## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 93 | గురువారం, అక్టోబర్ 31, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం!



### రాష్ట్రంలో కులగణన పూర్తిచేసి సన్నద్ధమవుదాం
### దేశ వ్యాప్తంగా చేపట్టే పరిస్థితిని కల్పిద్దాం.. రోల్ మోడల్‌గా తెలంగాణ
### ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టాలి
### పార్టీకి నష్టం చేస్తే సహించం.. విపక్షాల కుట్రల్ని తిప్పికొట్టాలి: రేవంత్
### కేంద్ర జనగణనలో ఓబీసీ గణననూ చేర్చాలి: టీపీసీసీ తీర్మానం
### కులగణనపై సభ.. రాహుల్ వచ్చే అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 30 : తెలంగాణలో ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన దేశానికే రోల్ మోడల్ కానుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది.. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందన్నారు. నవంబరు 31 కల్లా రాష్ట్రంలో కులగణనను పూర్తి చేసుకుని.. దేశవ్యాప్తంగా దీనిని చేపట్టాల్సిన పరిస్థితి కల్పించాలని, ఈ దిశగా ప్రధాని నరేంద్రమోదీపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్‌ను కేంద్రానికి పంపుతామన్నారు. తెలంగాణలో కులగణన చేపడతామంటూ ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం ఒక్కసారి మాట ఇచ్చారంటే ఎట్టిపరిస్థితుల్లోనూ నెరవేర్చి తీరతారని అన్నారు. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడం కాంగ్రెస్ నాయకులందరి బాధ్యత అని స్పష్టం చేశారు. "మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం. రేవంత్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీయే రేవంత్‌రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులే" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని సీఎం రేవంత్ అన్నారు. అందుకే కాంగ్రెస్ భావజాలంతో సంబంధం ఉన్న గోపిశెట్టి నిరంజన్‌ను బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమించుకున్నామని తెలిపారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా..

(మిగతా 2వ పేజీలో)






## స్వర్ణాంధ్ర సాధనకు
# 12 సూత్రాలు

### 'వికసిత్ భారత్'కుసమాంతరంగా 'విజన్ 2047'
### ఏఐ, రోబోటిక్స్ నాలెడ్జ్ సిటీలుగా అమరావతి, తిరుపతి, విశాఖ
### నీతి ఆయోగ్ బృందానికి చంద్రబాబు ప్రజెంటేషన్
### ప్రజారోగ్యమే ఫస్ట్.. సాంకేతికత, ఉపాధికి ప్రాధాన్యం
### డిమాండ్ - సప్లై ఆధారంగా నైపుణ్యాల మెరుగుదల
### ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
### 18 లక్షల మంది సూచనలతో 'విజన్' డాక్యుమెంట్
### క్లీన్ ఎనర్జీలో 7.5 లక్షల కోట్ల పెట్టుబడులు,
### 10 లక్షల మందికి ఉపాధి లక్ష్యం.. పాలసీ డాక్యుమెంట్ విడుదల

అమరావతి, అక్టోబరు 30 : 'స్వర్ణాంధ్ర - 2047' సాధనకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 12 సూత్రాలను నిర్దేశించారు. ఆ లక్ష్యాలను చేరుకోవడం ద్వారా 2047 నాటికి రాష్ట్ర రూపు రేఖలు మార్చేలా ప్రణాళికను సిద్ధం చేశారు. దీనిపై బుధవారం సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నీతిఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు అధికా రులు పాల్గొన్నారు. 'వికసిత్ భారత్-2047' విజన్ డాక్యుమెంట్‌ను ప్రధాని మోదీ వచ్చేనెల ఆవిష్కరించనున్నారు. రాష్ట్రాల అభిప్రాయాలు, లక్ష్యాలను

(మిగతా 2వ పేజీలో)



# ఉద్యోగులకు దీపావళి కానుక

### 22.75% నుంచి 26.39%కు పెరిగిన కరువు భత్యం
### నవంబరు వేతనంతో కలిపి డిసెంబరు నుంచి చెల్లింపు
### 28 నెలల డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాల్లో జమ
### సీపీఎస్ ఉద్యోగుల 10% బకాయిలు 'ప్రాన్' ఖాతాల్లోకి
### మిగతా సొమ్ము 17 సమాన వాయిదాల్లో చెల్లింపు
### ఉద్యోగులకు పెండింగ్‌లోనే మరో నాలుగు డీఏలు

హైదరాబాద్, అక్టోబరు 30 : రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దీపావళి కానుకగా.. ఒక కరువు భత్యాన్ని/ కరువు సహాయాన్ని (డీఏ/డీఆర్) ప్రకటించింది. మూల వేతనం, పింఛనుపై 3.64 శాతం డీఏ/డీఆర్‌ను చెల్లించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్లకు 22.75 శాతం డీఏ/డీఆర్ అమలవుతోంది. దీనికి 3.64 శాతాన్ని కలిపి 26.39 శాతాన్ని అమలు చేయనుంది. దీనిని నవంబరు వేతనంతో అంటే డిసెంబరు 1 నుంచి చెల్లించనుంది. 28 నెలల బకాయిలను ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైమ్ కంటింజెంట్ ఉద్యోగులుబీ పెన్షనర్లకు 2025 జనవరి వేతనం/ పింఛను అంటే ఫిబ్రవరి 1 నుంచి 17

(మిగతా 2వ పేజీలో)

# కొకైన్ ఎక్కడిది!?

### రాజ్ పాకాలపై పోలీసుల ప్రశ్నల వర్షం
### 8 గంటల్లో 80 నుంచి వంద ప్రశ్నలు
### విజయ్ మద్దూరి ఫోన్‌పై ఆరా..
### ఫామ్‌హౌజ్‌కు తీసుకెళ్లి తనిఖీలు



శంకర్‌పల్లి, అక్టోబరు 30 : మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను మోకిల పోలీసులు 8 గంటలపాటు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. దాదాపు 80 నుంచి వంద ప్రశ్నలు అడిగారని తెలుస్తోంది. దావత్‌కు ఎవరెవరు వచ్చారు? నుంచి మొదలుకుని పార్టీలోకి కొకైన్ ఎక్కడి నుంచి వచ్చిందనే

(మిగతా 2వ పేజీలో)



# కూల్చడాలు తప్ప చేసిందేమీ లేదు

### చిట్టినాయుడూ.. నువ్వా కేసీఆర్‌ను తుడిచేది?
### రేవంత్‌రెడ్డి లాంటి హౌలాకు భయపడం: కేటీఆర్

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

### జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయండి
### నవంబరు 8న ఎస్ఈ, ఈఈలతో వర్క్‌షాపు
### కేంద్రం నిధులను దుర్వినియోగం చేసిన వైసీపీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్





## బ్రాండ్ ఏపీ రూపకల్పనకు
# మద్దతివ్వండి

### టెక్నాలజీ, తయారీ రంగాల్లో సహకరించండి
### ఇంద్రానూయి, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవోతో లోకేశ్ భేటీ

అమరావతి, అక్టోబరు 30 : బ్రాండ్ ఏపీ రూపకల్పనకు మద్దతివ్వాలని, టెక్నాలజీ, తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు సహకరించాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ఆయన లాస్‌వేగాసలోని ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో పెప్సికో మాజీ సీఈవో ఇంద్రానూయి, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. ఇంద్రానూయితో భేటీ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ టెక్నాలజీ, తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతివ్వాలని కోరారు. విద్య, సాంకేతిక ఆధారిత నైపుణ్యాల అభివృద్ధితో యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. నైపుణ్యం కలిగిన యువత వారి కెరీర్‌లో విజయం సాధించడానికి దోహదపడే మెంటరింగ్ ప్రోగ్రామ్‌లను రూపొందించాలని కోరారు. ఏపీలో సాంకేతిక పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను ప్రత్యక్షంగా చూడటానికి ఒకసారి రాష్ట్రాన్ని సందర్శించాలని కోరారు. మంత్రి ప్రతిపాదనలపై ఇంద్రానూయి సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెట్టుబడులకు సహకారం అందిస్తామని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం!

ప్రతి క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని, ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిదని అభివర్ణించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు అన్ని జిల్లాలకు పరిశీలకులను నియమించాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌కు సీఎం సూచించారు. ఈ విషయంలో నేతలు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని, కష్టానికి ఫలితం ఉంటుందని చెప్పారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించబోదని స్పష్టం చేశారు. ఇక ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని గుర్తు చేశారు. ఈ పది నెలల్లో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. గ్రూప్-1 విషయంలోనూ విపక్షాలు రకరకాల అపోహలు సృష్టించి అడ్డుకోవాలని చూశాయని సీఎం ఆరోపించారు. జీవో, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు వచ్చినప్పుడు కాకుండా.. మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జారీ చేసిన జీవో 29పై కోర్టుకు వెళ్లారని, వారి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు.

### పార్టీకి నష్టం కలిగిస్తే సహించం..

అగ్రవర్ణాల కోసమే గ్రూప్-1 నిర్వహిస్తూ.. బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారనే వాదనను కొంత మంది తీసుకువచ్చారని రేవంత్ తెలిపారు. అయితే మెయిన్స్‌కు ఎంపికైన 31,383 మంది అభ్యర్థుల్లో అగ్రవర్ణాల వాళ్లు పది శాతం లోపు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. బీసీలు 57.11 శాతం ఉంటే.. ఎస్సీలు 15.38 శాతం, ఎస్టీలు 8.87 శాతం, ఈడబ్ల్యూఎస్ కోటాలో 8.84 శాతం ఎంపికయ్యారని వివరించారు. పార్టీకి నష్టం చేకూర్చేలా ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. "రేవంత్‌రెడ్డి చట్టాన్ని అమలు చేస్తాడు తప్ప.. వ్యక్తిగత ఎజెండాతో పనిచేయడు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలి" అని సీఎం అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించే అవకాశం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కులగణనపై చర్చ జరగకుండా ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కాగా, కులగణన కార్యక్రమాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఈ సర్వేకు సంబంధించి ఎటువంటి సందేహాలున్నా.. నివృత్తి చేసేందుకు గాంధీభవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

### 2న జిల్లాల వారీగా సమావేశాలు

కులగణనపై నవంబరు 2న రాష్ట్రంలోని 33 జిల్లాల్లో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో అవగాహనా సమావేశాలు నిర్వహించాలని మహేశ్‌కుమార్ గౌడ్ సూచించారు. కుల సంఘాలు, సివిల్ సొసైటీలు తదితరులను ఆ సమావేశాలకు ఆహ్వానించాలన్నారు. కులగణనపై సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డిసెంబరు 7 కల్లా రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని హైకోర్టుకు వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో ఓబీసీ గణనా చేపట్టాలంటూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. కాగా.. గత ప్రభుత్వం చేసిన ఆరాచకాలకు సంబందించి చర్యల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఓ ప్రశ్నకు సమాధానంగా మహేశ్‌కుమార్ చెప్పారు. కులగణనపై రాష్ట్ర స్థాయిలో నవంబరు 5 లేదా 6న బారీ బహిరంగ సభన నిర్వహించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆహ్వానిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఆయన ఇచ్చే సమయాన్ని బట్టి సభ తేదీ ఖరారు అవుతుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

### గిరిజన విద్యార్థినికి సీఎం రేవంత్ ఆర్థికసాయం

ఎంబీబీఎసలో సీటు సంపాదించినా.. కళాశాల ఫీజు కట్టేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థిని సాయి శ్రద్ధకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. కొమురం భీమ్ జిల్లా జైనూరు మండలం జెండాగూడ గ్రామానికి చెందిన సాయి శ్రద్ధ పరిస్థితి తన దృష్టికి రావడంతో.. ఆమె డాక్టర్ కావాలన్న కలను నెరవేర్చే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి ఆర్థిక సాయాన్ని అందించారు.

### ఇందిరమ్మ పాలనే మా ప్రభుత్వానికి ఆదర్శం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని తెలిసినప్పటికీ దేశ సమగ్రత, సమైకత్య, పటిష్టత కోసం కఠిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగిన ధీర వనిత ఇందిరాగాంధీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించకుని సీఎం ఆమెను స్మరించుకున్నారు. రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఆమె స్ఫూర్తితో పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపడుతున్నామని రేవంత్ తెలిపారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని సీఎం ఆయనకు నివాళులు అర్పించారు. సంస్థానాల విలీనం ద్వారా భారతదేశ సార్వభౌమత్వానికి నిండుదనాన్ని చేకూర్చిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.

# ఉద్యోగులకు దీపావళి కానుక

సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం వేర్వేరుగా 120, 121 జీవోలను జారీ చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1.7.2022, 1.1.2023, 1.7.2023, 1.1.2024, 1.7.2024లకు సంబంధించి ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడుబీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరో రెండు డీఏలు పెండింగ్ పడ్డాయి. వీటిని ఎప్పటికప్పుడు విడుదల చేయాల్సిందిగా ఉద్యోగులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చల మేరకు ఒక డీఏను ఇప్పుడు విడుదల చేసింది. ఈనెల 26న జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో కూడా దీనికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

### వీరికి కరువు భత్యం వర్తింపు

ప్రభుత్వ ఉద్యోగులతోపాటు 2020నాటి పీఆర్సీ ప్రకారం వేతనాలు పొందుతున్న జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది అందరికీ పెరిగిన 3.64% డీఏ వర్తిస్తుంది. 2020 నాటి రివైజ్డ్ పే స్కేళ్లు పొందుతున్న ఎయిడెడ్ సంస్థలు, ఎయిడెడ్ పాలిటెక్నిక్‌లలోని బోధన, బోధనేతర సిబ్బందికి పెరిగిన డీఏ వర్తిస్తుంది. యూనివర్సిటీల్లో 2020 నాటి పే స్కేళ్లు పొందుతున్న బోధన, బోధనేతర ఉద్యోగులకు వర్తిస్తుంది. 2015 నాటి పీఆర్సీ ప్రకారం వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు కూడా 4.716 శాతం డీఏను విడుదల చేసింది. వీరి డీఏ 59.196 శాతం నుంచి 63.912 శాతానికి పెరిగింది. ఇలాంటి ఉద్యోగులు చాలా తక్కువ శాతం ఉంటారు. వీరికి కూడా 1.7.2022 నుంచి డీఏ అమల్లోకి వస్తుంది. రాష్ట్రంలో 2016 నాటి కేంద్ర పీఆర్సీ ప్రకారం యూజీసీ/ఏఐసీటీఈ వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు 34 శాతం నుంచి 38 శాతానికి అంటే.. 4 శాతం డీఏను పెంచింది. ఇది కూడా 1.7.2022 నుంచే అమల్లోకి వస్తుంది. యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది, ప్రభుత్వ ఎయిడెడ్, అనుబంధ డిగ్రీ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, పాలిటెక్నిక్ సిబ్బంది అందరికీ పెరిగిన డీఏ వర్తిస్తుంది. 2006 నాటి కేంద్ర పీఆర్సీ ప్రకారం యూజీసీ/ఏఐసీటీఈ వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు 203 శాతం నుంచి 212 శాతానికి పెంచింది. ఇది కూడా 1.7.2022 నుంచి అమల్లోకి వస్తుంది. 2025 మార్చి 31లోపు లేదా అదే తేదీన రిటైర్ అయ్యే ఉద్యోగులకు డీఏ బకాయిలను 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తారు.

సీపీఎస్ ఉద్యోగులకు మాత్రం 28 నెలల బకాయిల్లో 10 శాతాన్ని వారి 'పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్ (ప్రాన్)' ఖాతాల్లో జమ చేస్తారు. మిగతా 90 శాతం బకాయిల సొమ్మును 2025 జనవరి వేతనంతో కలిపి, ఫిబ్రవరి 1 నుంచి 17 నెలల సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. ఈ ఉత్తర్వులు వెలువడడానికి ముందే ఏ ఉద్యోగి అయినా చనిపోతే.. వారి వారసులకు బకాయిలను ఏకమొత్తంగా ఒకేసారి చెల్లిస్తారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జీహెచ్ఎంసీ సిబ్బందికి సంబంధించిన డీఏ చెల్లింపుల మొత్తం వ్యయాన్ని ఆ కమిటీలు, జీహెచ్ఎంసీయే భరించాల్సి ఉంటుంది.

### పెన్షనర్లకు డీఆర్ చెల్లింపు ఇలా..

- 1.7.2018 తర్వాత రిటైరై 2020 నాటి పీఆర్సీ వేతనాలు పొందుతున్న పెన్షనర్లకు 3.64 శాతం డీఆర్ వర్తిస్తుంది.
- 1.7.2018కు ముందు రిటైరై 2021 జూన్ 11న జారీ అయిన జీవో నంబర్ 55 ప్రకారం పెన్షన్ మొత్తం కన్సాలిడేట్ అయినవారికి కూడా డీఆర్ వర్తిస్తుంది.
- 2015 నాటి పీఆర్సీ ప్రకారం పెన్షన్లు పొందుతున్న పింఛనర్లకు డీఆర్ 59.196 శాతం నుంచి 63.912 శాతానికి అంటే... 4.716 పెరిగింది. యూజీసీ/ఏఐసీటీఈ ప్రకారం పెన్షన్లు పొందుతున్న వారికి 34 నుంచి 38 శాతానికి డీఆర్ పెరిగింది.
- మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థలు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో బోధన, బోధనేతర రిటైర్డ్ సిబ్బందికి పెరిగిన 3.64 శాతం డీఆర్ వర్తిస్తుంది.

# కొకైన్ ఎక్కడిది!?



అంశం వరకూ ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. మరీ ముఖ్యంగా విజయ్ మద్దూరి ఫోన్ గురించి ఆరా తీశారు. ఫామ్‌హౌజ్ పార్టీ కేసులో రాజ్ పాకాలకు హైకోర్టు విధించిన గడువు బుధవారంతో ముగియడంతో ఆయన పోలీసు విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.16 గంటలకు ఇద్దరు న్యాయవాదులతో వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ పర్యవేక్షణలో ఆయనను న్యాయవాదుల సమక్షంలో విచారించారు. ఆయన మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

### పోలీసులకు విజయ్ మద్దూరి ఝులక్

రాజ్ పాకాల ఫామ్‌హౌజ్‌లో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. పార్టీలో విజయ్ మద్దూరికి డ్రగ్స్ టెస్టు చేయగా.. ఆయన కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. ఆయనపై కేసు నమోదు చేశారు. అయితే, ఫామ్‌హౌజ్‌లోనే విజయ్‌ను అదుపులోకి తీసుకోవడానికి ముందు ఆయన పోలీసులు తీసుకున్నారు. కానీ, ఆ సమయంలో విజయ్ పక్కనే ఆయన భార్య ఉన్నారు. ఆమె తనకు తెలిసిన ఓ మహిళ మొబైల్‌ను విజయ్ ఫోన్ అని చెప్పి పోలీసులకు అందజేశారు. అనంతరం స్టేషన్ బెయిల్ ఇచ్చి విజయ్‌ను పంపేశారు. ఆ తర్వాత సదరు మహిళ వచ్చి తన ఫోన్ ఇవ్వాలంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే, విజయ్ మద్దూరి తమకు ఫోన్ ఇవ్వని విషయాన్ని ప్రస్తావించారు. ఆయన ఎక్కడ ఉన్నారు? ఆయన ఫోన్ ఎక్కడ ఉంది? అని ప్రశ్నించారు. ఆయన ఫోన్ విషయం తనకు తెలియదంటూనే ఫాంహౌజ్‌లో ఏమైనా పడిపోయిందేమోనని రాజ్ పాకాల సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. దాంతో, ఫోన్ వెతికేందుకు పోలీసులు మధ్యాహ్నం 3:11 గంటలకు రాజ్ పాకాలను ఆయన ఫాంహౌజ్‌కు తీసుకెళ్లారు. అక్కడ 4 బెడ్ రూముల్లో లాకర్లను తెరిపించి పరిశీలించారు. డిజిటల్ లాకర్లను కూడా తెరిపించి పరిశీలించారు. సుమారు గంటపాటు తనిఖీ చేసినా ఫోన్ దొరకలేదు. ఆయనను తిరిగి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి రాత్రి 8.16 గంటల వరకూ మరోసారి విచారించారు. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని చెప్పి.. స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తులో ఏర్పాటు చేశారు.

### ఇంట్లో దావత్ చేసుకుంటే ఇంత రాద్ధాంతమా!?

కొత్త ఇంటిని నిర్మించుకుని బంధువులు, స్నేహితులతో దావత్ చేసుకుంటే రాద్ధాంతం చేస్తున్నారని రాజ్ పాకాల ఆవేదన వ్యక్తం చేశారు. దావత్‌కు తమ కుటుంబ సభ్యులు హాజరయ్యారని, అక్కడ జరిగింది రేవ్ పార్టీ, డ్రగ్స్ పార్టీ కాదని చెప్పారు. విజయ్ మద్దూరి ఎక్కడో డ్రగ్స్ తీసుకుని ఇక్కడ పరీక్షలో తేలితే తమకేం సంబంధమని ప్రశ్నించారు. పోలీసుల విచారణలో తాను ఆయనకు డ్రగ్స్ ఇచ్చినట్లు చెప్పలేదన్నారు.

# భారీగా పెరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయి. ఈ విషయాన్ని ఆర్‌బీఐ హాఫ్ ఇయర్ నివేదిక వెల్లడించింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల నిల్వ ఉన్నది. ఇక మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఆర్‌బీఐ వద్ద ఉందని నివేదిక పేర్కొంది. మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా మార్చి 2024 చివరి నాటికి 8.15 శాతం నుంచి సెప్టెంబర్ 2024 చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది. మార్చి 2024 నాటికి ఆర్‌బీఐ వద్ద 822.10 టన్నుల బంగారం ఉన్నది. ఇందులో దేశీయంగా 408.31 టన్నులు, 387.26 టన్నులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ ఉన్నది. 26.53 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఉంది. ఈ సంవత్సరం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి ఆర్‌బీఐ వంద టన్నుల బంగారాన్ని భారత్‌కు దిగుమతి చేసుకున్నది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ వద్ద 822.10 టన్నుల గోల్డ్ నిల్వలు ఉన్నాయి. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా ఆర్బీఐ విదేశాల్లో ఉంచిన బంగారం నిల్వలను భారత్‌కు దిగుమతి చేసుకుంటున్నది. దాంతో బంగారం సేఫ్‌గా ఉంటుందని అంచనా వేస్తున్నారు. సెప్టెంబర్ 2022 నుంచి భారత్ ఇప్పటి వరకు 214 టన్నుల బంగారాన్ని ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది.

## స్వర్ణాంధ్ర సాధనకు 12 సూత్రాలు

గుర్తించడంలో భాగంగా బుధవారం నీతి ఆయోగ్ ప్రతినిధులు బుధవారం ఏపీకి వచ్చారు. 'వికసిత్ భారత్-2047'కు సమాంతరంగా 'స్వర్ణాంధ్ర' సాధనను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై 18 లక్షల మంది ప్రజల నుంచి వచ్చిన సూచనలను క్రోడీకరించి 'విజన్- 2047'లో చేర్చామని చంద్రబాబు చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని... అందుకే ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామని చెప్పారు. ఏఐ, రోబోటిక్స్ నాలెడ్జ్ సిటీలుగా అమరావతి, తిరుపతి, విశాఖలను తీర్చిదిద్దుతామన్నారు. గతంలో ఇంటికొక ఐటీ ఉద్యోగి ఉండాలన్న లక్ష్యంతో పనిచేసి ప్రజల తలసరి ఆదాయం పెంచామని, ఇప్పుడు అదేబాటలో ఇంటికొక పారిశ్రామికవేత్త ఉండాలని విజన్- 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలనలో సాంకేతికత... ఇలా ఆయా లక్ష్యాలపై నీతి ఆయోగ్ సభ్యులకు చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

### జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయండి

### నవంబరు 8న ఎస్ఈ, ఈఈలతో వర్క్‌షాపు

### కేంద్రం నిధులను దుర్వినియోగం చేసిన వైసీపీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



అమరావతి, అక్టోబరు 30 : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే జల్‌జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, జల్‌జీవన్ మిషన్ ద్వారా కేంద్రం అందించే నిధులను ఇందుకోసం సద్వినియోగం చేసుకుందామని స్పష్టం చేశారు. ఈ శాఖ బాధ్యతలు చేపట్టిన తొలిరోజుల్లో జల్‌జీవన్ మిషన్‌లో చేపట్టిన పనుల్లో లోపాలను గుర్తించామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్‌మిషన్ ద్వారా రాష్ట్రానికి పంపిన నిధులను గత ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేదన్నారు. పైప్‌లైన్లు కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేయలేదని సమీక్షల ద్వారా తేలిందన్నారు. పలుచోట్ల అసలు పనులే మొదలు కాలేదని, వాటిని సరిదిద్దుతూ పనులు వేగవంతం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులు సక్రమంగా చేపట్టడం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని ఇవ్వగలమన్నారు. ప్రభుత్వ ప్రణాళికలను తెలియజేసేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు, ఈఈలతో వర్క్‌షాపు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎస్ఈలు, ఈఈలతో వర్క్‌షాపును వచ్చే నెల 8న నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ సంజీవరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూల్చడాలు తప్ప చేసిందేమీ లేదు

### చిట్టినాయుడూ.. నువ్వా కేసీఆర్‌ను తుడిచేది?

### రేవంత్‌రెడ్డి లాంటి హౌలాకు భయపడం: కేటీఆర్



హైదరాబాద్, అక్టోబరు 30 : కట్టిందేమీ లేదు.. కూల్చడాలు తప్ప.. రేవంత్‌రెడ్డి పది నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన దానికన్నా.. వాళ్ల నుంచి లాక్కున్నదే ఎక్కువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నమ్మి నానబోస్తే పుచ్చులు చేతికొచ్చినట్లు ఆయన పాలన ఉందని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఎద్దేవా చేశారు. రేవంత్ పదవుల కోసం పరితపిస్తున్నారని, నాడు.. కేసీఆర్ ఉన్నపదవిని తృణప్రాయంగా వదిలేశారని, ఉద్యమానికి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టారన్నారు. అలాంటి కేసీఆర్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ మండిపడ్డారు. కాగా, ఎన్నికల హామీలు అమలు చేయాలని వాట్సాపలో ప్రశ్నించిన భాస్కర్ ముదిరాజ్‌పై మహబూబ్‌నగర్ సీఐ అప్పయ్య బెల్ట్‌తో కొట్టిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం బాధితునితో హైదరాబాద్ నుంచి ఫోన్లో మాట్లాడిన ఆయన.. రేవంత్‌రెడ్డి లాంటి హౌలా వ్యక్తుల బెదిరింపులకు భయపడేది లేదన్నారు.



## బ్రాండ్ ఏపీ రూపకల్పనకు మద్దతివ్వండి

హామీ ఇచ్చారు. కాగా, ప్రభుత్వ సేవల్లో కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం)ను మెరుగుపరచడానికి సేల్స్‌ఫోర్స్ ఐన్‌స్టీన్ అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని ఏపీలో పరిచయం చేయాలని సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాను మంత్రి లోకేశ్ కోరారు. స్మార్ట్ గవర్నెన్స్, ఏఐ డ్రైవెన్ ఎకానమీపై దృష్టి సారించామని, ఏపీలో ఏఐ స్కిలింగ్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు సహకరిచాలని కోరారు. సేల్స్‌ఫోర్స్ ఏఐ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రాక్టికల్ ట్రైనింగ్, టెక్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసేందుకు స్థానిక స్టార్ట్‌పలకు ఏఐ టూల్స్, మెంటార్‌షిపను అందించాలని కోరారు. ఏపీలోని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ సేఫ్టీ, అర్బన్ ప్లానింగ్ వంటి రంగాల్లో భాగస్వామ్యం అందించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ సహచర బృందంతో మాట్లాడతానని క్లారా తెలిపారు.



## ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

### నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 30:-ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి గ్రామాలలో బోర్లు వేసి మోటార్ల గురించి ప్రజలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీరు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ మంత్రి ఆదేశాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ వి బి సి ట్రస్ట్ కు యూనియన్ బ్యాంక్ భారీ విరాళం

### - SVBC కి రూ.55 లక్షల చెక్కిని.. టిటిడి అదనపు ఈవో.. "వెంకయ్య చౌదరికి".. అందజేత

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 30 జన సముద్రం న్యూస్

తిరుపతి జిల్లా టీటీడీ ఎస్వీబీసీ ట్రస్టు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ విరాళం ఇచ్చింది. ఆ బ్యాంకు ఎండీ మనీ మేఘలై, జోనల్ హెడ్ ఛైర్మన్ సీవీఎన్ భాస్కరరావు, రీజినల్ హెడ్ గాలి రాంప్రసాద్ రూ.55 లక్షల చెక్కును తిరుమలలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి మంగళవారం మధ్యాహ్నం అందజేశారు.

## బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తే ? 5 లక్షలు జరిమానా

### - మద్యం షాపులకు చంద్రబాబు వార్నింగ్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 30 జన సముద్రం న్యూస్



ఏపీ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించవద్దని, సీఎం చంద్రబాబు అన్నారు. బెల్ట్ షాపులకు మద్యం వికరించే లిక్కర్ షాపుకు ? 5 లక్షలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు..!! రెండో తూరి లిక్కర్ షాపు వారు నిబంధనలను అతిక్రమిస్తే పర్మినెంట్గా లైసెన్స్ రద్దు చేస్తామని లిక్కర్ షాపుల వాళ్లకు ప్రెస్ మీట్ ద్వారా వార్నింగ్ ఇవ్వడం జరిగినది..! ఎవరైనా ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్లు అమ్మిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి అన్ని లిక్కర్ షాపులకి వార్నింగ్ ఇవ్వడం జరిగినది.. ఇకముందు ఎక్కడ బెల్ట్ షాపులు కనపడనా, లిక్కర్ షాపుల్లో ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్ల అమ్మిన, బెల్ట్ షాపులను ప్రోత్సహించే, ఊహించిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంటూ చెప్పుకొచ్చారు..



## అకస్మాత్తుగా తనిఖీ చేసిన హౌసింగ్ జిల్లా అధికారి శివయ్య

లక్కిరెడ్డిపల్లి- జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 30

లక్కిరెడ్డిపల్లి మండల లో చింతకుంటవారిపల్లె లేఔట్ ను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ అధికారి శివయ్య అకస్మాత్తుగా తనిఖీ చేసి, లేఔట్ ఎటువంటి సదుపాయాలు ఉన్నాయి, బిల్లులు ఏమన్నా పెండింగ్ ఉన్న, బాత్రూం బిల్లులు, లేఔట్ లో రోడ్డు, ఇతర సమస్యలు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తెలియజేస్తూ మాకు రోడ్డు లేదు వెయ్యండి సార్ త్వరలో నూతన ఇల్లును శ్రీకారం చుట్టుతున్న ప్రభుత్వం లేఔట్ లో పరిశీలన చేసి వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి, ఏఈ ఆఫీస్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలన చేసి, కంప్యూటర్లు, ఇతర వస్తువులు ఏమైనా సమస్యలుంటే ఏఈ ని అడిగి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మండలంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎవరైనా ఇల్లు సగం కట్టి ఆగి ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలి ఒకవేళ పూర్తి చేయలేక పోతే డిసెంబర్లో ప్రభుత్వ నించి వారికి ఎటువంటి నిధులు రాకుండా ఆగిపోతాయి . ఎంపీడీవో రెడ్డయ్య తో మాట్లాడుతూ మండలంలో ఉన్న లబ్ధిదారులు అందరికీ సచివాలయం ఉన్న ఇంజనీర్ అసిస్టెంట్లు గ్రామాల్లో సమావేశాలు వేసి లబ్ధిదారులకు, ప్రజా నాయకులకు తెలియజేయాలని ఏఈ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ సాకిబండ జనార్ధన్, డివిజన్ ఆపరేటర్ రమణ, ఆపరేటర్ సుమతి, ప్రేమ్ కుమార్, లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

## దుర్మార్గుడైన నరకాసురుని..!! సత్తి భామ అంతముందించిన రోజే దీపావళి పండుగ

### అక్టోబర్ 31నే దేశవ్యాప్తంగా దీపావళి జరుపుకోవాలి..! అంటున్న పండితులు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 30 జన సముద్రం న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటారు. దుర్మర్గుడైన నరకాసురుడిని సత్యభామ అంతమొందించడంతో అందరు సంబురాలు చేసుకుంటారు. ఆ రోజే అందరూ దీపావళి చేసుకుంటారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా పండుగను జరుపుకునేందుకు యావత్ దేశం సిద్ధమైంది.అయితే అమావాస్య రెండు రోజులు ఉండడంతో పండుగ జరుపుకోవడం సందిగ్ధత ఏర్పడింది. అక్టోబర్ 31 దీపావళి జరుపుకోవాలా లేక నవంబర్ 1న పండుగ జరుపుకోవాలనే దానిపై చర్చలు కొనసాగుతోన్నాయి.అయితే అమావాస్య అక్టోబర్ 31 అంటే గురువారం మధ్యాహ్నం మొదలవు తుంది.. ఈ అమావాస్య మరుసటి రోజు అంటే నవంబర్ 1న సాయంత్రం ముగుస్తుంది...!!దీపావళి సంబంధించి సాయంత్ర నుంచి రాత్రి పూజలు నిర్వహిస్తారువేద క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 31 మధ్యాహ్నం 3 గంటల 12 నిమిషాలకు అమావాస్య స్టార్ట్ అవుతుంది. నవంబర్ 1 సాయంత్రం 5 గంటల 14 నిమిషాలకు అమావాస్య వెళ్లిపోతుంది. దీంతో అక్టోబర్ 31న పండుగ జరుపుకోవాలని పలువురు పండితులు వివరిస్తున్నారు. అయితే కొంత మంది మాత్రం నవంబర్ 1న దీపావళి జరుపుకోవాలని చూచిస్తున్నారు. అయితే సెలవు విషయానికి వస్తే కొన్ని సంస్థలు గురువారం రోజు సెలవు ఇవ్వగా.. మరికొన్ని సంస్థలు శుక్రవారం హాలీడే డిక్లేర్ చేశాయి. ప్రభుత్వం అక్టోబర్ 31న సెలవు ప్రకటించింది. దీంతో చాలా మంది గురువారం రోజే పండుగ జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.

## రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

## రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి - జనసముద్రం న్యూస్ అక్టోబరు,30



సియం చంద్రబాబు నాయుడునాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని పేర్కొన్న మంత్రి ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని దేవున్ని ప్రార్థించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు.. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. సియం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లని పారద్రోలినట్లుగా.. ఒక్కొక్క మార్పు సాధించుకుంటూ బంగారు భవిష్యత్ ను నిర్మించుకుందామని సూచించారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ పండగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు.


## ప్రెస్‌మీట్ నోట్ హెూంమంత్రి అనిత స్పందించాలి

### ఇంటిపనిమనిషి గంగను కొట్టిన పోలీసులను సస్పెండ్ చేయాలి. కేసు నమోదు చేయాలి.

### గంగకు నష్టపరిహారం చెల్లించాలి.



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జగదాంబ జంక్షన్,అక్టోబర్30 రాష్ట్ర ప్రభుత్వం మహిళలరక్షణ కోసం చేపట్టిన పటిష్టమైన చర్యలను అమలు చేయాల్సిన పోలీసులే గంగ అనే ఇంటిపని చేసుకునే మహిళపై అమానుషంగా, చట్టవ్యతిరేకంగా ప్రవర్తించి, స్టేషన్లో కొట్టి కాలు విరగ్గొట్టిన ఘటన జరిగి (4రోజులు అవుతున్నా) నేటికీ రాష్ట్ర ప్రభుత్వం, హెూంమంత్రి అనిత స్పందించకపోవడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాము. ఆక్సిజన్ టవర్స్‌లో గంగ అనే మహిళ ఇళ్లల్లో పనిచేసుకుంటూ జీవిస్తుంది. ఆమెపై ఆ ఇంటి యజమాని ప్రియాంక నల్లపూసలు పోయాయని గంగ ఆ నల్లపూసలు దొంగతనం చేసిందని ఈ నెల 26న ఎంవిపి క్రైం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై పోలీసులు విచారణ పేరుతో గంగను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళి లాఠీతో కొట్టారు. గంగ ఎడమకాలు విరిగిపోయింది. నల్లపూసలు ఎక్కడ తాకట్టు పెట్టావో చెప్పుని ఇద్దరు మహిళా కానిస్టేబుల్సు గంగ చాతిపై కూర్చొని ఆమె కదలకుండా కాళ్లు పట్టుకొని ఎస్ఐ నరవ జగదీష్ ఆమె అరికాళ్లపై లాఠీతోనూ, పైపుతోనూ విపరీతంగా కొట్టారు. ఈ మొత్తం వ్యవహారంలో సక్రమంగా విచారణ జరపకుండా ఆ భాగ్యరాలుపై పోలీస్‌లు దాష్టికం చేసారు. విశాఖపట్నంలో పోలీస్ రాజ్యం నడుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో హెూం మినిష్టర్ అనిత జోక్యం చేసుకొని పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలి. క్రిమినల్ కేసులు పెట్టాలి. పోలీసుల వల్ల కాళ్లు విరగబడ్డ గంగకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. తప్పుడు కేసు పెట్టిన ఇంటి యాజమానురాలు ప్రియాంకపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలి. ఆక్సిజన్ టవర్స్‌లో వేదింపులకు గురవుతున్న ఇంటిపనివారల కోసం ప్రత్యేక గ్రీవెన్ సెల్ పోలీసులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి. ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి పి.మణి, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు, ఇంట పనివారల సంఘం నాయకులు కె.కుమారి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి. వెంకటరావు, అధ్యక్షులు జె.ఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి.

### జగతిని జాగృతిచేసే చైతన్యదీప్తిల శోభావళి.

### ప్రతి ఇంటా దా ఆనందదివ్వెలు వెలగాలి

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.

రాయచోటి - జనసముద్రం దినపత్రిక అక్టోబర్,30 దుష్ట శిక్షణకు,శిష్ఠ రక్షణకు ప్రతీకగా దీపావళి నిలిస్తుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు.ప్రజలందరికీ సకల శుభాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు అందాలని,ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని , అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వెలు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీకాంత్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.






## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 4వరోజు అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, అక్టోబర్:30 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 4వరోజు మాలధారణ చేసిన స్వాములు కి అయ్యప్ప స్వామి భక్తసమాజం వారు భిక్ష ఏర్పాటు చేశారు అని,ఈ రోజు శ్రీ అయ్యప్పస్వామి వారి దేవస్థానం లో (మేడ వెంకటరెడ్డి గారి కుటుంబ సభ్యులు కొవ్వూరి వెంకటకృష్ణరెడ్డి-కొవ్వూరి నాగేంద్రఈశ్వర్ రెడ్డి గారు అయ్యప్పస్వామి వారికి నూతన హుండీ బహుకరించారు.. ఆ హుండీ ఈ రోజు స్వామి వారి అభిషేకం అనంతరం దాతలు చేతులు మీదగా అయ్యప్ప స్వామి భక్తసమాజం వారు ప్రారంభించారు.అనిఆలయ చైర్మన్ గురుస్వామి సబ్బేళ్ల రామారెడ్డి స్వామి తెలియ జేసారు.. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు...

## కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు : డిపో మేనేజర్ బత్తుల రామస్వామి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్30.

రాబోవు కార్తీకమాస సందర్భముగా మాచర్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను పంచారామాలకు ఏర్పాటు చేసినట్లు మాచర్ల డిపో మేనేజర్ బత్తుల రామస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారము రాత్రి 10.00 గంలకు బయలుదేరి సోమవారము ఒక్కరోజే ఐదు పంచారామ క్షేత్రముల దర్శనము చేయించుకుని మంగళవారము ఉదయం మాచర్ల చేరుకుంటుంది. ఈ బస్సులు నవంబరు 3 వ తేదీ,10 వ తేదీ,17 వ తేదీ మరియు 24 వ తేదీన మాచర్ల బస్టాండ్ నుండి బయలు దేరును. చార్జీ ఒక్కొక్కరికీ 1600/- రూ.లు మాత్రమే. కనుక శివ భక్తులు ఈ అవకాశమును సద్వినియోగించుకుని పవిత్ర కార్తీకమాసము నందు పంచారామ క్షేత్రాలను దర్శించుకుని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ బత్తుల రామస్వామి తెలియజేశారు.



## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబరు 30 : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. మధుసూదన్ రావు, ఆర్డిఓ ఏ. శ్రీనివాస్, తాసిల్దార్ పుల్లారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు : డిపో మేనేజర్ బత్తుల రామస్వామి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్30.

రాబోవు కార్తీకమాస సందర్భముగా మాచర్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను పంచారామాలకు ఏర్పాటు చేసినట్లు మాచర్ల డిపో మేనేజర్ బత్తుల రామస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారము రాత్రి 10.00 గంలకు బయలుదేరి సోమవారము ఒక్కరోజే ఐదు పంచారామ క్షేత్రముల దర్శనము చేయించుకుని మంగళవారము ఉదయం మాచర్ల చేరుకుంటుంది. ఈ బస్సులు నవంబరు 3 వ తేదీ,10 వ తేదీ,17 వ తేదీ మరియు 24 వ తేదీన మాచర్ల బస్టాండ్ నుండి బయలు దేరును. చార్జీ ఒక్కొక్కరికీ 1600/- రూ.లు మాత్రమే. కనుక శివ భక్తులు ఈ అవకాశమును సద్వినియోగించుకుని పవిత్ర కార్తీకమాసము నందు పంచారామ క్షేత్రాలను దర్శించుకుని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ బత్తుల రామస్వామి తెలియజేశారు.





## లక్కిరెడ్డి పల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30

లక్కిరెడ్డి పల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన యనమల మదనమోహన్ మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కార్యకర్తలతో సమావేశమై సమస్యల పైన రివ్యూ నిర్వహించి కార్యకర్తలకు నాయకులకు ప్రజలందరికీ పేరుపేరునా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోమసూద్,ధనుంజయ, యనమల విశ్వనాథ్, గంటా వెంకటకృష్ణ,కట్టమీద ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## క్రాకర్స్ టాల్స్ ను ప్రారంభించిన యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జ్యోతి న్యూస్ లక్కిరెడ్డి పల్లి మండలంలో స్థానికంగా ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో తాత్కాలిక లైసెన్స్ పొంది క్రాకర్ స్టాల్స్ ని ప్రారంభించిన మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ క్రాకర్స్ స్టాల్స్ నెంబర్ వన్ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి స్టాల్ ను గంటా వెంకటకృష్ణ, యనమల విశ్వనాథ్, ఇద్దరి ఆహ్వానాన్ని మన్నించి తన అనుచర గణంతో మదన్మోహన్ రిబ్బన్ కటింగ్ చేసి స్వీట్స్ పంచి, స్టాల్ ను బాగా జరపాలని, బాగా జరగాలని ఆశిస్తున్నాను అన్నాడు అలాగే ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసుకున్నటువంటి అందరూ కూడా నీరు, ఇసుక, మంట నార్పే గ్యాస్ సిలిండర్ తమ వద్ద ఉంచుకోవాలని అందరూ జాగ్రత్త అమ్ముకోవాలని సూచించాడు ఈ కార్యక్రమంలో, మసూద్, ఓబులేసు, కట్టమీద ఆంజనేయులు, నాగ సాయి శ్రీకాంత్, టిడిపి యువ నేస్తం సీకేపల్లి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రిషి ఈఎం యుపి స్కూల్ లో దీపావళి వేడుకలు

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 శ్రీ రిషి ఈఎం యు పి స్కూల్ ఓబులవారిపల్లె నందు దీపావళిని ఘనంగా నిర్వహించచడం జరిగినది. కరస్పాండెంట్ యువరాజు మాట్లాడుతూ అందరికీ ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. దీపావళి భారతీయ సంస్కృతికి ప్రతిబింబముగా వెలుగుండేవి భారతీయ పండుగలు వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి కుల మత వర్గ విభేదాలు విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీపాల దీపావళి జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తి స్వభావళి నరకాసుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజున అతడి పీడ వదిలి ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణాసురుని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనంద ఉత్సాహాలతో దీపావళి జరుపుకుంటారు అని రామాయణం చెబుతుంది. హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ రిషి స్కూల్ అందు విద్యార్థులను నరకాసుడు సత్యభామ వేషాలలో ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. దీపావళి రోజున విద్యార్థులకు ఎంతో జాగ్రత్తగా బాణాసంచా కాల్చినప్పుడు విద్యార్థులు ఎంతో జాగ్రత్త వహించాలని హెచ్ఎం దామోదరవల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు అందరూ కలిసి ఎంతో ఆనంద ఉత్సాహాలతో దీపావళి పండుగను ముందస్తుగా స్కూలు యందు



జరుపుకోవడం జరిగినది



## మాచర్ల పట్టణంలో జరిగిన 4వ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అన్వర్ భాష జన్మదిన వేడుక

జనసముద్రంన్యూస్, అక్టోబర్30, మాచర్ల. 4వ క్లస్టర్ ఇంఛర్జ్ షేక్ అన్వర్ భాషా జన్మదినం సందర్భంగా బుధవారం కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు కొమెర అనంత రాములు ,బత్తుల సతీష్ కుమార్, కొమెర సాంబ , కొమెర శ్రీను, బత్తుల దుర్గారావు ,బత్తుల మల్లికార్జున బాలస్వామి ,బత్తుల నీలంరాజు ,కొమెర నాగేశ్వరరావు ,బత్తుల అమరలింగం పాల్గొన్నారు.





## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### - దీపావళి సామాన్ల విక్రయ షాపుల వద్ద తనిఖీలు చేస్తున్న పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు.

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 30, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని నిబంధనలు పాటించకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు కొయ్యలగూడెంలోని దీపావళి సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన దీపావళి మందు గుండు సామానం విక్రయ షాపులను స్థానిక ఎస్సై వి చంద్రశేఖర్ తో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా షాపుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను పరిశీలించి షాపుల యజమానులకు పలు సూచనలు చేశారు నిబంధనలు పట్ల అలసత్వం వహించితే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం ఎస్సై వి. చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్వర్ భాషా కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కంభంపాటి అనిల్, చంటి, జానీ

జనసముద్రంన్యూస్, అక్టోబర్30, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 4వ క్లస్టర్ ఇంఛార్జ్ అన్వర్ భాష పుట్టినరోజు సందర్భంగా పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కంభంపాటి అనిల్ కుమార్, కంభంపాటి చంటి (మానస వైన్స్) మరియు రామాటాకీస్ జానీ బుధవారం పుట్టినరోజు జరుపుకుంటున్న అన్వర్ భాషా నీ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వివాహ వేడుకకు హాజరైన పవన్ గౌడ్ దంపతులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 ( పామిడి ) గుంతకల్లు మున్సిపాలిటీ లోనీ ఆంథోని స్ట్రీట్ వాస్తవ్యులు 73 ఫ్యామిలీ జీలాన్, పిలుపుమేరకు రిసెప్షన్ కార్యక్రమనికి గుంతకల్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్ దంపతులు పట్టణంలోని మహేంద్ర కల్యాణమండపం నందు ముఖ్యఅతిధిగా హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపారు.



## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి మణి దివ్య

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 30,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని దీపావళి. క్రేకర్స్ విక్రయిస్తున్న షా పుల యజమానులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అని కొయ్యలగూడెం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీ మణిదీప్య పేర్కొన్నారు కొయ్యలగూడెం తహసిల్దార్ చల్లన్న దొర ఆదేశాల మేరకు కొయ్యలగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఏర్పాటు చేసిన దీపావళి క్రాకర్స్ విక్రయ షాపులను ఆమె సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు షాపుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు పరిశీలించడంతోపాటుగా షాపుల యజమానులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వో బట్టు వెంకటేశ్వరరావు వీఆర్ఏ అవుటుపల్లి జ్యోతి హెూంగార్డు ఎస్ కె. సత్తార్ బి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో వ్యక్తి అరెస్ట్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 30, ఏలూరు జిల్లా , కొయ్యలగూడెం మండలంలోని ఒక్కో కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన రాయపూడి నాగమహేష్ అనే వ్యక్తి పై వచ్చిన ఫిర్యాదుతో అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు కార్యక్రమంలో కొయ్యలగూడెం ఎస్సై వి చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## దొనకొండ మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి స్థానిక దొనకొండ మండలంలోని జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వం వారు నిర్దేశించిన నూతన పని విభాగాలపై అవగాహన కల్పిస్తూ పలు అంశాలను వివరిస్తూ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీడి ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల దేవి పాల్గొని ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి క్లస్టర్ లోనూ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన నూతన పని విభాగాన్ని వారికి వివరిస్తూ ఇటీవల కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లను నూతన వ్యక్తులను జాయిన్ కావడం వలన వారికి అవగాహన కల్పిస్తూ పలు అంశాలను వివరించడమైనది ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మలాదేవి. మరియు ఏపీవో దేవయ్య టెక్నికల్ అసిస్టెంట్ ఫయాజ్. కురిచేడు దొనకొండ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు టిఏలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది



## పామిడి 3వ,4వ వార్డులలో టీడీపీ సభ్యత్వ నమోదు చేయిస్తున్న టీడీపీ నాయకులు

### -టీడీపీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 ( పామిడి )

గుంతకల్లు శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి నగర పంచాయతీ లోని పరిధిలో 3,4 వార్డులలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ,టీడీపీ నాయకులు ఆర్ ఆర్ రమేష్, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ,జిల్లా తెలుగుయువత కార్యదర్శి కరూరు శివ శంకర్, తెల్ బాషా,టౌన్ యూత్ లీడర్ 4 వార్డు రవి, 3 వార్డు టీడీపీ నాయకులు ఓబుళకృష్ణ, సంజీవ,డీలర్ వెంకటేష్,ప్రతాప్ యాదవ్, పురుషోత్తం, కిట్టా మరియు 4 వార్డు సభ్యులు తిమ్మప్ప, సర్వేష్, డీలర్ఓబులేసు, ఆది, మరియు రవి యువ సైన్యం మరియు ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల శివ, కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

## సంక్షేమ శాఖమంత్రిని కలిసిన పామిడి బిజెపి నాయకులు



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 ( పామిడి )

పామిడి మండల బీజేపీ నాయకులు బుధవారం రోజున, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే కురుబ సవిత నీ పెనుకొండ పట్టణంలో ఉన్న వారి క్యాంప్ కార్యాలయం నందు బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్, పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి ఇరువురు మర్యాద పూర్వకంగా కలిసారు.

## చీకటిని ప్రారదోలి వెలుగును నింపే పండగ దీపావళి



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30

చీకటిని ప్రారదోలి వెలుగును నింపే పండగ దీపావళి అని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు రేపు జరగబోయే దీపావళి పండుగ శ్రద్ధ శక్తులతో జాగ్రత్తగా జరుపుకోవాలని సూచించాడు లోకకంతకుడైన నరకాసురుని వధించి విజయం సాధించిన ఆనందంలో జరుపుకునే పండుగ దీపావళి అని ఆయన తెలియజేశారు రాయచోటి నియోజకవర్గం ప్రజలందరికీ మరొకసారి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశాడు



## టీటీడీ పాలకవర్గంలో జంగాకు చోటు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 30, పల్నాడు జిల్లా, గురజాల

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం చైర్మన్ మెంబర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్గా బిఆర్ నాయుడును నియమించగా, ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి టిటిడి సభ్యుడిగా మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి నియమితులయ్యారు. జంగా కృష్ణమూర్తి ఇటీవల వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## రైతులకు భీమా పంటల భీమా

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

దొనకొండ మండలంలోని వద్దిపాడు. సంగాపురం. గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పంటల బీమా పథకం గురించి ఎన్ లక్ష్మీనారాయణ వివరించారు అదేవిధంగా ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో నామ మాత్రపు ప్రీమియం చెల్లించి సభ్యులుగా చేరాలని మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలిపారు అదేవిధంగా వాతావరణ పరిస్థితులు బాగు లేనప్పుడు రైతులు సాగు చేసిన పంట నష్టపోతే భీమా వర్తిస్తుందని కనుక ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. పప్పు సెనగ. మినుములు. జొన్న. ఎర్ర మిరప. మొక్కజొన్న పంటలకు బీమా కోసం డిసెంబర్ 15 చివరి తేదీ వరి పంటకి డిసెంబర్ 31 వరకు ప్రీమియం చెల్లించవచ్చునని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేయడం జరిగింది



### అంకాలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టిన సర్పంచ్

### గ్రామ అభివృద్ధే నా లక్ష్యం : బాణావత్ సరస్వతిభాయ్- బాలు నాయక్

జన సముద్రంన్యూస్, అక్టోబర్ 30, పల్నాడు జిల్లా, కారంపూడి.

రాష్ట్రవ్యాప్తంగా పేరు గాంచిన పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి సాక్షిగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని సర్పంచ్ బాణావత్ సరస్వతి భాయ్ - బాలునాయక్ అన్నారు. కారంపూడి లోని పల్నాటి ప్రజల ఇలవేల్పులైన శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కాంక్రీట్ పనులను బుధవారం సర్పంచ్ బానావత్ సరస్వతి భాయ్ - బాలు నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేవాలయం అభివృద్ధి పనులను నిర్వీరియం చేశారని అన్నారు. దేవాలయాలు బాగుంటేనే,, గ్రామం బాగుంటుంది అనే ఉద్దేశంతోనే మొట్టమొదటిగా గ్రామ దేవాలయం పనులను ప్రారంభించామని తెలిపారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి మేజర్ పంచాయతీని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అంటూ తెలిపారు. త్వరలోనే మేజర్ పంచాయతీలోని గత ప్రభుత్వం చేపట్టనీ పనులన్నీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి గ్రామంలోని ప్రజలందరూ సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలంటూ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సూపర్వైజర్ , కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, బొమ్మని శ్రీను, మాజీ ఎంపీపీ నాగులు నాయక్, అతూకూరి గోపి, దేవాలయం పూజారి వాసు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

### సమస్త భక్తులకు కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి

### మహిమాన్విత దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయిని గా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



జనసముద్రం న్యూస్ కరీంనగర్:

భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా , ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా , సమస్త కోరికలు నెరవేర్చే వం లక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి , నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హోమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యాది నంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# అతి త్వరలో ప్రారంభానికి సిద్ధమైన మల్టిపర్పస్ పార్క్

**నగర ప్రజలకు అహ్లాదం... ఆనందం పంచేలా రూ: 12 కోట్లతో పార్కు సుందరీకరణ.**

**పాటలకు అనువుగా చూపరులను ఆకట్టుకునే రూ: 2 కోట్లతో అందమైన మ్యూజికల్ పౌంటెన్.**

**మ్యూజికల్ పౌంటెన్ రిహార్సల్స్ ను పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్ రావు.**

**500 కే. వీ ట్రాన్స్ఫార్మర్ పార్కులో ఏర్పాటు చేయాల్సి ఉంది.**

**మ్యూజికల్ పౌంటెన్ 3 సంవత్సరాల నిర్వాహణ ఏజెన్సీ బాధ్యతే.**

**చక్కటీ గ్రీనరీ రకరకాల మొక్కలతో లాండ్ స్కేపింగ్...చిన్నారుల కోసం ప్లే ఇక్యూమెంట్స్ ఏర్పాటు.**

**అధికారులు, ఏజెన్సీకి సలహాలు సూచనలు చేసిన మేయర్.**

**పార్కు రక్షణ చర్యలకోసం అధికారులకు ఆదేశాలు.**





జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 30: నగర ప్రజలకు అహ్లాదం... ఆనందం పంచేలా నగరం నడి ఒడ్డున అందమైన మల్టిపర్పస్ పార్క్ ను అతి త్వరలోనే ప్రారంభం చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ ఆద్వర్యంలో 6 ఎకరాల స్థలంలో దాదాపు 12 కోట్ల రూపాయల నిధులతో నగరపాలక సంస్థ మల్టిపర్పస్ పార్క్ సుంధరీకరణ పనులను పూర్తి చేసింది. ఇందులో భాగంగా 2 కోట్లతో అందరిని అబ్బురపరిచేలా... చుపరులను ఆకట్టుకునేలా చక్కటి మ్యూజికల్ పౌంటెన్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం రోజు కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మాధవి- మహేష్, ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సి కాంట్రాక్టర్లతో కలిసి మల్టిపర్పస్ పార్క్ లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ పౌంటెన్ రిహార్సల్స్ ను మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. వివిధ రకాల పాటలకు అనువుగా మ్యూజికల్ పౌంటెన్ పని తీరును, సౌండ్ సిస్టమ్ ను తనిఖీ చేశారు. అధికారులు, ఏజెన్సి కాంట్రాక్టర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. అంతే కాకుండా మల్టిపర్పస్ పార్క్ లో అహ్లాదం కోసం చక్కచి గ్రీనరీ, వివిధ రకాల మొక్కలతో ల్యాండ్ స్కేపింగ్, ఈపీడీఎం వాకింగ్ ట్రాక్, ఆంఫీ థియేటర్, గజీభో, చిన్నారుల కోసం వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. పార్కు విద్యుత్ వినియోగంకు సరిపడా 500 కే.వీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ నగర ప్రజలకు ప్రతి రోజు సాయంత్రం అహ్లాదం ఆనందం అందించేందుకు మల్టిపర్పస్ పార్క్ ను సుంధరంగా తీర్చిదిద్దామని తెలిపారు. పార్కును రూ 12 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలతో సుంధరంగా తీర్చి దిద్దామని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా నగర వ్యాప్తంగా చాలా పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని.... అందులో మల్టిపర్పస్ పార్క్ చాలా ప్రాముఖ్యత ను కలిగిందని తెలిపారు. పార్కులో అహ్లాద వాతావరణం కలిగేలా చక్కటి గ్రీనరీ, రకరకాల పూల మొక్కలు, సీటింగ్ కోసం బేంచ్ లు, గజీబోలు, చారిత్మాత్మక చిత్రాల ప్రదర్శన కోసం ఒక ఆంఫీ థియేటర్, ఈపీడీఎం వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పార్కులోనే వివిధ రకాల ఆహార పదార్థాల కోసం ఫుడ్ కోర్టులు, క్యాంటీన్ కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్కులో 2 కోట్లతో ఏర్పాటు చేసిన మ్యూజికల్ పౌంటెన్ వివిధ రకాల పాటలకు అనువుగా మ్యూజిక్ తో వాటర్ డ్యాన్సింగ్ చేస్తూ... చూపరులను ఆకట్టుకొని ఆనందం పంచుతుందని తెలిపారు. ప్రతి రోజు 30 నిమిషాల పాటు మ్యూజికల్ పౌంటెన్ ప్రదర్శన ఇచ్చేలా చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. మ్యూజికల్ పౌంటెన్ నిర్వహణ 3 సంవత్సరాల పాటు ఏర్పాటు చేసిన ఏజెన్సి బాధ్యతే అని తెలిపారు. పార్కులోకి ప్రవేశించేందుకు ప్రత్యేక ఎంట్రీ టికెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పార్కులో విద్యుత్ వినియోగం కోసం 500 కేవి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పార్కులోకి వచ్చిన వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని... ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మల్టిపర్పస్ పార్క్ ను అతి త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మధవి- మహేష్, ఎస్.ఈ రాజ్ కుమార్, ఈ యాదగిరి, డీఈ అయూబ్ ఖాన్, ఏఈ ఘఫూర్, ఏజెన్సి కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం పులిమామిడి చీకటివెంకటేశ్వరస్వామి దేవాలయం

### విష్ణు కుండినులు, అక్కన్న మాదన్నల మొక్కులు తీర్చిన ఆపద మొక్కుల

### వాడు ఆదిశంకరాచార్యులు దర్శించిన పుణ్య క్షేత్రం





చారిత్రకంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామ సమీపంలో కలదు. స్వయంభు చీకటివెంకటేశ్వర స్వామి దేవాలయం అతి పురాతనమైనదిగా తిరుమల కళ్యాణ వెంకటేశ్వరస్వామిగా పూజలందుకుంటున్నాడు. పులిమామిడి గ్రామానికి ఉత్తరాన అటవీ ప్రాంతంలోని గుహాలయంలో స్వయంభువుగా వెలిసినట్లు ప్రతీతి. ఈ దేవాలయం శ్రీశ్రీశ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంగా, అగస్త్య వెంకటేశ్వర స్వామి ఆలయంగా వెలుగొంది విష్ణు కుండిన రాజులచే పూజలందుకున్నట్లు ఆధారాలున్నాయి. కీ?శ? 788 లో జన్మించిన ఆదిశంకరాచార్యులు. హిందుధర్మ పునర్వ్యస్థీకరణ, అద్వైతతత్వాన్ని ప్రబోధిస్తూ భారతదేశ పర్యటణలో భాగంగా మఠమందిరాలను ఏర్పాటుచేస్తూ చారిత్రక పులిమామిడి చీకట వెంకటేశ్వరస్వామిని దర్శించి ఆలయప్రాంగణంలో ఆగస్తేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ చేసినట్లు భక్తులు విశ్వసిస్తున్నారు. గోల్కొండ చివరి నవాబు తానీషా ( 1658-1687) కొలువులో మంత్రిగా సేనానిగా పనిచేసిన అక్కన్న మాదన్నలు అంచెగుర్రాలపై వచ్చి చీకటి వెంకటేశ్వరస్వామిని దర్శించి మొక్కులు తీర్చుకునేవారు. తమ మేనల్లుడు కంచర్ల గోపన్న ( రామదాసు పేరుతో ప్రసిద్ధి) భద్రాచలం తహసీల్దార్గా ఉండి సర్కారు డబ్బుతో దేవాలయం నిర్మించాడు. శిస్తుచెల్లించనందుకు గోపన్నను తానీషా ఖైదు చేయించాడు. దిక్కుతోచని అక్కన్న మాదన్నలు ఈ దేవాలయానికి వచ్చి తమ మేనల్లుడు రామదాసు విడుదలైతే బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని మొక్కుకోగా మండలం రోజుల్లోనే రామదాసు గొప్పభక్తుడని విశ్వసించిన తానీషా రామదాసును వదిలివేయడంతో అక్కన్న మాదన్నల చేతుల మీదుగా మొదటిసారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడమే కాక 500 ఎకరాల భూమిని దీప, దూప నైవేద్యాలు ఆలయ నిర్వహణ కొరకు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు రెవెన్యూ రికార్డుల్లో స్వామి వారి పేరున కేవలం 238 ఎకరాల భూమి మాత్రమే ఉన్నది. పులిమామిడి గ్రామప్రజలు దేవాలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. 1686 లో అక్కన్న మాదన్నల హత్య తరువాత ఈ ఆలయంపై ముష్కరులు దాడిచేసి ధ్వంసం చేశారు. ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా కొనసాగుతున్న మొకరాల వెంకట్రామయ్య వారి అనువంశీకులు పులిమామిడి గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని పునరుద్ధరించి నిత్యపూజ కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. 1971 లో మొకరాల నర్సింహ్మ శాస్త్రీ ఈ దేవాలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖకు అప్పగించడం జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి రోజున పద్మావతి సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అనారోగ్య పీడితులు, గ్రహ పీడిత భక్తులు వారి వారి కోరికలతో చీకటి వెంకటేశ్వరస్వామిని మండలం రోజుల ( 40 ) పాటు సేవిస్తే వారి బాధలు తొలగి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు ప్రసాధిస్తూ భక్తులకు ప్రత్యక్ష కలియుగ దైవంగా దర్శనం ఇస్తున్నాడు. పౌరాణిక గాధ :శ్రీహర్ష తిరుమలగా, కళ్యాణ వెంకటేశ్వర స్వామిగా భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చే స్వామి వారిని మాఘ పౌర్ణమి రోజున సుందరదాసు, వసుంధర దాసులు, గుహాలయంలోకి ప్రవేశించి మోక్షం పొందినట్లు పౌరాణిక గాధ ప్రచారంలో ఉన్నది. ఆనాటి నుండి సుందరదాసు శ్వేతనాగుగా. వసుంధర దాసు శక్తి స్వరూపిణిగా ఈ ఆలయాన్ని రక్షిస్తు దర్శనమిస్తారు. జయవిజయులతోపాటు సుందర, వసుంధర దాసులు ఆలయంలో కొలువైయున్నారు. శ్రీ స్వామి వారిచేత సుందర, వసుందర దాసులు శాపవిమోచనం పొందిన సమయంలో స్వామివారు నిలబడిన గుండు పాదాల గుండుగా ప్రసిద్ధి పొందింది. సుందర, వసుంధర దాసులు వరాలు పొందారు కాబట్టి వరాల గుండుగా కుడా పిలుస్తారు. నేటికి భక్తులు ఆపాదాల కొండపైగల పాద ముద్రికలను శ్రీ పాధ దర్శనంగా భావించి పూజించి వరాలు పొందుతారని ప్రగాడ విశ్వాసం..పెద్దమ్మ గుడి చీకటివెంకటేశ్వరస్వామి ఆలయానికి అత్యంత చేరువలో మర్రిమాను క్రింద పెద్దమ్మతల్లి గుడి ఉంది. ఇక్కడి అమ్మవారు గ్రామదేవతగా భక్తుల కోరికలు తీర్చేకల్పవల్లిగా పూజలందుకుంటుంది. అమ్మవారికి కోళ్లు, మాంసాహారం నైవేద్యంగా సమర్పిస్తారు. పెద్దమ్మగుడికి భక్తులు ఎక్కువగా ఆదివారం, గురువారం ఇతర శెలవు దినాల్లో వచ్చి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్దలతో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. రోజు రోజుకు భక్తుల సంఖ్య క్రమేనా పెరుగుతుంది. ఇలా చేరుకోవచ్చు: హైద్రాబాద్ జంట నగరాలతో పాటు ఇబ్రహీంపట్నం, షాద్నగర్, శంషాబాద్, కడ్తాల్, ఆమనగల్, కందుకూరు, తుక్కుగూడ నుండి వచ్చే భక్తులు మహేశ్వరం మండల కేంద్రానికి వచ్చి 4 కి?మి దూరంలో వున్న శ్రీ చీకటి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి నేరుగా చేరుకోవచ్చు. స్వతంత్ర జర్నలిస్ట్ కట్టెకొమ్ముల జగన్ రెడ్డిలి 9951648422



## జన్నారం మండలంలో భారీ వర్షం భారీగా నష్టపోయిన రైతులు ప్రభుత్వమే ఆదుకోవాలి పంట రైతులు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) అక్టోబర్ 30

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో భారీ ఈదురుగాలులతో వర్షం పడింది మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వరి పంట భారీగా నేలకొరిగింది దీంతో అక్కడి రైతులు చేతికొచ్చిన పంట చేజేతులా నేలపాలైందంటూ వాపోతున్నారు దీనిపై ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు గ్రామంలోని గొల్లపెల్లి రాజన్న పంట పొలం పూర్తిగా నేలపాలు అవడంతో కన్నీరు మున్నీరు  అవుతున్నారు దీనిపై ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు




## కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి.... గాదె రుక్మరెడ్డి మెమోరియల్ హై స్కూల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30

మహబూబాబాద్ పట్టణ పరిధిలో గాదెరుక్మరెడ్డిమెమోరియల్ హై స్కూల్ విద్యార్దులు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి అని పకార్డ్స్ తో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగానికృష్ణమూర్తి మాట్లాడుతూ దీపావళీ పండగ సందర్భగా టపాకసులు కాల్చడం ద్వారా కాలుష్యం ఏర్పడుతుందని ఒక్కొక్కసారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మంచి వాతావరణంలో ఎవ్వరికీ ఇబ్బందులు కలగకుండా కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు

## ఆగని మట్టి మాఫియా ఆగడాలు పెద్ద పాపయ్య పల్లె  గ్రామస్తుల ఆందోళన..

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 30: హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామ శివారులో సబ్ స్టేషన్ పక్కన ఎస్సారెస్పీ కెనాల్ ను ఆనుకొని ఉన్న ఎస్సార్ఎస్పి ల్యాండ్ లో సుమారు 7  ఫీట్ల లోతు కొంతమంది మట్టి మాఫియా నాయకులు సబ్ స్టేషన్ దగ్గర జెసిబిలతో  తీస్తూ టిప్పర్లు, ట్రాక్టర్ల, తో మట్టి నీ ప్రైవేట్  వ్యక్తుల వెంచర్లలో పోస్తూ నా నా బీభత్సం సృష్టిస్తున్నారని పేర్కొంటున్నారు.మేము తరలించే మట్టి ఓ పోలీస్  అధికారికి అని  మట్టిని తరలిస్తున్నామని అనుకుంటూ బహిరంగంగ రాత్రి పగలు అను తేడా లేకుండా మట్టిని తరలించుకుంటూ పోతూ అడ్డు అదుపు లేకుండా మట్టిని తరలిస్తుంటే చూసి చూడనట్టు గా  వ్యవహరిస్తున్నా ఎస్సారెస్పీ అధికారులు డీఈ లు,జేఈలు, వర్క్ ఇన్స్పెక్టర్స్ ,అండ్ లస్కర్స్,  వీరి అందరు హస్తం ఉన్నదని పెద్ద పాపయ్య పల్లె  గ్రామస్తులు తెలిపారు. దీని  వలన ఎస్సార్ ఎస్పీ కెనాల్ కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వెంటనే మట్టి మాఫియా నుండి ఎస్సార్ ఎస్పీ కెనాల్ ను రక్షణ కల్పించి మట్టి మాఫియా ఆగడాలను అదుపు చేయాలని డివిజన్ నెంబర్ 6 అధికారి దృష్టికి తీసుకువెళ్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.  దీనిపై  వెంటనే అధికారులు స్పందించి  ఎస్సారెస్పీ  కెనాల్  నీటి పై ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులను కాపాడాలని  అధికారులను వారు కోరుతున్నారు.



## రిటైర్మెంట్ తరువాత గురించి ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలి

### - ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30 మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ    గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందుతున్న ఆర్ఎస్ఐ  ఏ. నరహరి ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన  పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఎస్పీ  మాట్లాడుతూ.. ముందుగా పదవి విరమణ శుభాకాంక్షలు  తెలిపారు. పదవి విరమణ తరువాత ఏమి చేయాలి అనే దానిపై  ముందస్తుగా అందరు ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి.  ముందస్తు ప్రణాళిక లేనిచో మానసికంగా ఏన్నో సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది అని తెలిపారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన మనము ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.  రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని తెపినారు. రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటు న్నాను అని తెలిపారు.  మీరు  పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని , ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించండి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్,ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు పుల్లారావు, శేఖర్, సునంద,మౌనిక సిబ్బంది, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# బీసీ లు రాజ్యాధికారం సాదించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30

మహబూబాబాద్ పట్టణ పరిధిలోబీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ టౌన్ కమిటీల నిర్మాణం లో భాగంగామహబూబాబాద్ జిల్లా కేంద్రం,గోపి త్రివేణి నిలయం,ఇదుల పూసపెల్లి రోడ్డు లో మంగళవారం సాయంత్రం జరిగింది మిట్టింగ్ లో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్  గౌడ్ అధ్యక్షతన , జంపాల గోపి, కొడుపు గంటి శ్రీధర్ సహాయ సహకారాలతో జరిగిన సమావేశంలో, గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు ఓటు వేసి యంత్రాలు కాదు ప్రజా పాలనలో భాగస్వామ్యం కావాలని,బీసీ లు రాజ్యాధికారాం సాధించే వరకు పోరాటం చేయాలనీ అన్నారు,. ముఖ్య అతిధి,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈడబ్ల్యూస్ రద్దుచేయాలి. జీవో. 29వెంటలే రద్దు చేయాలనీ, చట్ట సభలో రాజకీయ రిజర్వేషన్ ప్రకారం మా వాటా మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు,అధికార ప్రతినిధి కట్ల విష్ణు మాట్లాడుతూ రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని కోరారు. బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు వేముల వెంకన్న మాట్లాడుతూ బీసీల అందరం కలిసి పోరాడితే రాజ్యాధికారం మనదే ,జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు జంపాల గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నాకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని బిసి రాజ్యాధికార సమితికి సైనికునిగా పనిచేస్తానని ప్రమాణం చేశాడు. మహబూబాద్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడుపుగంటి శ్రీధర్ రజక మాట్లాడుతూ మహబూబాబాద్ టౌన్ లో



ఉన్నటువంటి అన్ని బీసీ కులాలను ఐక్యం చేసి బిసి రాజ్యాధికార సమితిలో తన వంతు బాధ్యత పోషిస్తానని తెలియజేశాడు. మరిపెడ మండల అధ్యక్షుడు సామకూరి కృష్ణ మాట్లాడుతూ బీసీ కులాలన్నీ ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎక్కువ భాగం బీసీలే రాజ్యాధికారం చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గౌరవ అధ్యక్షులు గంధసిరి వేణు యువజన నాయకులు చిత్తారి సోమన్న, యాదవ సంఘం నాయకులు దూదిమెట్ల మోహన్రావు బయ్య నరేష్, జంపాల ధర్గేష్, మధు నాయి బ్రాహ్మణ, ఉమేష్ చందర్, రామరబోయిన వీరన్న, నిదిగొండ మధు, కుమ్మరి కుంట నాగన్న, గీస గాని రంజిత్ గౌడ్  ముంజాల సంజీవ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## వాత్సల్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థుల స్వాగత వేడుకలు.

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :భువనగిరి మండలంలోని వాత్సల్య ఇన్స్ట ట్యూట్ ఆఫ్ సైన్స్ పాలిటెక్నిక్ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుకలను సీనియర్ విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ , కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్  హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు కోర్సు పూర్తయిన వెంటనే క్యాంపస్ ప్లేస్మెంట్ , ప్రాంగణ ఎంపికలు ప్రతి సంవత్సరం జరుగుతాయని, ఏ ఒక్క విద్యార్థి ఉద్యోగం సాధించలేదని నిరుత్సాహం ఉండదని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పన మా లక్ష్యం అని అన్నారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సహకారం చేసే దిశగా అడుగులు వేయాలని, పట్టుదలతో శ్రమించినప్పుడే విజయం మీ  చెంత చేరుతుందని అన్నారు. ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రణాళికతో కూడిన విద్య ను అందించడమే మా వాత్సల్య విద్య సంస్థ ఉద్దేశమని అన్నారు. వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి వెంకట్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జ్  కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేష్, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి,




రామాంజనేయులు, కొంక రేఖ, బత్తిని నర్మద,శృతి వాత్సల్య ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేందర్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీల్ నాన్ టీచింగ్ స్టాఫ్ స్నేహిక, కావ్య, కల్పన, గోపాలకృష్ణ, శంకర్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.



## కలెక్టర్, డీఈఓ లకు హైకోర్టు నుండి నోటీసులు జారీ.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 30 అక్టోబర్ కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) సి.హెచ్.వి.ఎస్.జనార్దన్ రావు కు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు, పుట్టిన తేదీ, సేవా పుస్తకం (సర్వీస్ బుక్), డీఈవో కార్యాలయానికి మంజూరు కాపాడిన నిధులు, తీర్మానాలు, యూసీ లు, ప్రభుత్వ వాహనం నెంబరు, పెట్రోల్/ డీజిల్ బిల్లు రసీదులు, పాఠశాలల సందర్శన (టూర్ డైరీ) తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా కోరగా సంవత్సరములుగా నిర్లక్ష్యం కనబరిచిన విషయం విధితమే. దీనిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, టీజీ బి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాం. రాజయ్య డీఈవో కలెక్టర్ ల నిర్లక్ష్యంపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు లాయర్ ఎ.రాజు రిట్ పిటిషన్ (20090/2024) దీంతో స్పందించిన తెలంగాణ హైకోర్టు జడ్జి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలాసత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) కరీంనగర్ సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావుకు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం లకు నోటీసులు జారీ చేయడం జరిగింది.  కోరిన అర్.టి.ఐ. సమాచారం 90 రోజులలో ఇవ్వాలని తాజాగా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దాదాపురెండు సంవత్సరాల నుండి ఆర్.టి.ఐ (సమాచార హక్కు చట్టం) ను డీఈవో జనార్దన్ రావు తుంగలో తొక్కుతూ ఉండడం గమనార్హం. నేటి వరకు సమాచారాన్ని అందించకపోవడంతో రాష్ట్ర హైకోర్టు తగు సూచనలు చేసింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, డీఈవో సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం లకు హైకోర్టు నోటీసులు జారీ అయ్యాయి. సంవత్సరాల తరబడిగా సహ చట్టం ద్వారా సమాచారాన్ని ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కరీంనగర్ డీఈవో జనార్దన్ రావు, జిల్లా కలెక్టర్ లపై చర్యలు తీసుకోవాలని, తగువిధంగా జరిమానా ఇప్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య హైకోర్టు జడ్జి (న్యాయమూర్తి) ని కోరడం జరిగింది.



## రేషన్ డీలర్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ జెసి వీరారెడ్డి ఘనంగా సన్మానం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న  జెసి వీరారెడ్డి గారిని తన చాంబర్లో యాదాద్రిభువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య గారి ఆధ్వర్యంలో జిల్లా డీఎస్ఓ మరియు ఎస్ ఓ గారి సమక్షంలో శాలువాతో సన్మానించి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేయడం జరిగింది ఇట్టి ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ మరియు రాష్ట్ర కార్యదర్శి రేపాక రమేష్ గార్ల సమక్షంలో రేషన్ డీలర్లు పడుతున్న ఇబ్బందులను ఐ ఎం జి గోదాముల నుండి డీలర్లకు వచ్చే బియ్యం తక్కువతూకంతో రావడంతో డీలర్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించి డీలర్లకు తగు న్యాయం చేయిస్తానని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ సంజీవరావు. సరస్వతి, నర్సిరెడ్డి రాజపేట మండల అధ్యక్షులు పోచయ్య భువనగిరి మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు నిమ్మల రమేష్ డీలర్లు ఆకుల శ్రీనివాస్ ఎలుగల శివ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనావస సముదాయల్లో టపాసుల దుకాణాలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి -పొన్నం ప్రభాకర్,హైదారాబాద్ ఇన్చార్జి మంత్రి

### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30

దీపావళి ఒక పెద్ద వేడుక ఈ పండగ సందర్భంగా జరిగే అగ్నిప్రమాదాలు నివారించడానికి టపాసుల కాల్చేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి..రాష్ట్రం మొత్తం మరియు జంట నగరాల్లో టపాసుల దుకాణాలు చిన్న చిన్న గల్లిల్లో ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది..ఇప్పటికే హైదారాబాద్ లో అబిడ్స్ తో పాటు యకత్ పుర లోని చంద్ర నగర్ లో టపాసుల దుకాణాలు వల్ల రెండు అగ్ని ప్రమాదాలు జరిగాయి... అదృష్టవశాత్తూ పెద్దగా ప్రమాదం జరగలేదు.  టపాసుల దుకాణాల వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఆ టపాసుల దుకాణాలని మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హైదారాబాద్ జిల్లా అధికారులను అదేశిస్తున్న..వెంటనే ఎక్కడైనా చిన్న చిన్న గల్లిల్లో జన నివాస ప్రాంతాల్లో, వ్యాపార ప్రదేశాల్లో ఎలాంటి టపాసుల దుకాణాలు నిర్వహించే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలి..వాటికి ప్రత్యామ్నాయంగా హైదరాబాదులోని ఖాళీ ప్రదేశాలు, క్రీడా మైదానాలు, పాఠశాల టపాసులు దుకాణాలు వాడుకోవాలి..ఎక్కడైనా నివాస ప్రాంతాల మధ్య టపాసుల దుకాణాలు ఉంటే సంబంధిత ఏరియా అధికారి బాధ్యత వహించాలి..ప్రమాదాలు నివారించడానికి అందరి సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి.. ఎక్కడైనా జనావాసా,లు నివాస సముదాయాల్లో టపాసులు అమ్ముతుంటే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని కోరుతున్నా..

## కుల గణను ఇతర శాఖలకు కేటాయించాలి

జనసముద్రం న్యూస్, చిన్నశంకరంపేట మండలం, అక్టోబర్ 30, మెదక్ జిల్లా:



ప్రభుత్వం ఉపాధ్యాయుల చేత కుల గణను చేయించడం సరికాదని ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలయ్య తెలిపారు. బుధవారం చిన్నశంకరం పేటలో మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు పాఠశాలలో పని భారం పెరిగిపోతుందని, కుల గణను గ్రామంలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు అప్పగించాలని కోరారు.






## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర 30 , ఎర్రుపాలెం

ఎమ్మెల్సీ  క్యాంపెన్లో భాగంగా ఈరోజు ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కే జి బి వి పాఠశాలను టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ సందర్శించినైనది. ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు అప్లికేషన్ ఫారం అందించి నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే మరొకసారి ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ యం ఎల్ సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మండల ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు గారు మండల కమిటీ సభ్యులు వెంకటకృష్ణ,  నంద్రు వెంకటేశ్వరరావు గురుకుల పాఠశాల కేజీబీవీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జుజుర్ తండాలో పిడుగుపాటుకు ఎద్దులు మృతి



జనసముద్ర న్యూస్, అక్టోబర్ 30 (డోర్నకల్ డివిజన్)మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని జుజుర్ తండ గ్రామపంచాయతీకి చెందిన హేమసుందర్ S లచ్చిరాం ఎద్దులు సాయంత్రం పిడుగు పడి చనిపోయినవి ఈ వార్త తెలుసుకున్న తండావాసులు చాలా బాధాకరమని అని చెబుతున్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



జనసముద్ర న్యూస్, అక్టోబర్ 30(డోర్నకల్ డివిజన్)
మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసమానతల చీకట్లను పారదోలి తోటి వారి జీవితాల్లో వెలుగులు పంచేలా దివ్వెల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నియంతృత్వ చీకట్లను తరిమి ప్రజాస్వామ్య వెలుగులు పూయించిన ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టుగానే ఒకరికొకరు చేయుతగా నిలిచి ప్రజా ప్రభుత్వ లక్ష్యమైన సకల జనుల సంక్షేమానికి, తెలంగాణ ప్రగతికి పాటు పడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.

# పల్నాడు జిల్లా కూటమి నాయకుల ఆత్మీయ సమావేశానికి హాజరైన కొమెర, మున్నా





జనసముద్ర న్యూస్,అక్టోబర్ 30,పల్నాడు జిల్లా, మాచర్ల నరసరావుపేట పట్టణంలో బుధవారం జరిగిన పల్నాడు జిల్లా కూటమి నాయకుల ఆత్మీయ సమావేశానికి మాచర్ల పట్టిన టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మున్నా రాంబాబు హాజరయ్యారు.

# మాచర్ల నియోజకవర్గంలో"ప్రజావేదిక" కార్యక్రమాన్ని దయచేసి మొదలుపెట్టండి : జనసేన నాయకుడు - పాలెపోగు బాబు



జనసముద్రంన్యూస్, అక్టోబర్30, మాచర్ల, పల్నాడు జిల్లా.
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిగడిచిన నాలుగు నెలల లోనే నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారన్నారు .
అలాగే నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు... అలాగే కొన్ని సంవత్సరాల నుండి సామాన్య ప్రజలు వారికి వున్న సమస్యలను నేరుగా మీ వద్దకు చేరుకునీ ఆ సమస్య కి పరిష్కారం మీ వలన మాత్రమె తీరుతాయి అని నమ్మకం గా వున్నారు.
ముఖ్యం గా ఇప్పుదున్న సమస్య కొంతమంది ప్రభుత్వ స్థలాలను,పోరంబోకుస్థలాలను,ఇష్టారాజ్యం గా మింగారు. పొదుపు సంఘాలలో సమస్యలు, ఆరోగ్య అవసరాలు, అధికారుల ఇబ్బందులు , ఎన్నో వున్నాయి. యిటువంటి ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం వలన ప్రజల సమస్యలు తీరుతాయని నమ్మకంగా ఉన్నారు.
నెలకి ఒక్కసారి అయినా ప్రజావేదిక కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని కోరుకుంటున్నాను.ప్రతీ సోమవారం జరిగే గ్రీవిన్స్ కార్యక్రమం లో అయినా నెలకి ఒక్కసారి ఒక మండలము లో మీరు పాల్గొన్నపుడు కొన్ని సమస్యలు తీరుతాయి. ప్రజలతో మీకు దగ్గర బంధం ఇంకా వుంటుందని ప్రజల నమ్మకం అని చెప్పారు.

# మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో భాగస్వామ్యమవుతాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.30.
అమెరికా పర్యటనలో ఉన్న లోకేష్ తో.. లాస్ వేగాస్ నగరంలో భేటీ అయిన..ఎఫిసెన్స్ చైర్మన్ రాము, మరియు ప్రతినిధులు ఏపీలో ఐటి..ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అభివృద్ధి అంశాలపై.. మంత్రి లోకేష్ తో చర్చించిన ఎఫిసెన్స్గ్రూప్ప్రతినిధులు.ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు.. మరియు ఐటి ఇతర రంగాల అభివృద్ధికై... అమెరికా పర్యటనలో ఉన్న మానవ వనరులు అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, మరియు కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి లోకేష్ తో...ఎఫిసెన్స్ సిస్టమ్స్ గ్రూప్ చైర్మన్ మరియు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం భేటీ అయ్యారు.
లాస్ వెగాస్ నగరంలో జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ తో.. వెనిగండ్ల రాము పలు అంశాలపై మాట్లాడారు... మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు ఇతర రంగాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని ఎఫిసెన్స్ చైర్మన్ రాము మంత్రి లోకేష్ తో అన్నారు.
ఆంధ్రప్రదేశ్లో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్కిల్ డెవలప్మెంట్మరియు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎఫిసెన్స్ సిస్టమ్స్ గ్రూప్ సంస్థ.. కూటమి ప్రభుత్వంతో అన్ని విధాలుగా భాగస్వామ్యమవుతూ పనిచేస్తుందని .. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మరియు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు.
గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటుగా ఐటీ మరియు స్కిల్ డెవలప్మెంట్ విభాగాలు కూడా సర్వ నాశనం అయ్యాయని రాము ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలోయువతకుఉపాధిఅవకాశాలుకల్పించడంతో పాటు. వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు లోకేష్ చేస్తున్నకృషిఅభినందనీయమనిఎమ్మెల్యేరాముకొనీయాడా రు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తనలాంటి ఎందరో ఉత్సాహంగా ఉన్నారని ఈ సందర్భంగా రాము అన్నారు.
మంత్రి లోకేష్ తో జరిగిన భేటీలో..ఎఫిసెన్స్ సిస్టమ్స్ సీఈఓసంజీవ్,సి.ఓ.ఓఅడుసుమిల్లిరామారావుపాల్గొన్నారు.

# గందోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి ఎస్బీ.గుల్షన్, మైనారిటీ నాయకులు, కొడంగల్



కొడంగల్ మండల్ అక్టోబర్ 30 జనసముద్రం న్యూస్.
గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 1న కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్ నుంచి పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహిబూబ్ సుభాని దర్గా వరకు గంధోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. దర్గా లో ప్రార్థనల అనంతరం సాయంత్రం అన్నదానం ఉంటుంది. అదే విధంగా 2వ తేదిన జామే మస్జీద్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, గ్యార్మీ షరీఫ్ ప్రెసిడెంట్ మిర్జా నిసార్ బేగ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖలీద్, ఎండీ.ఆబీద్, ఎండీ.ఆమెర్ హుస్సేన్, సుల్తాన్ నసీరుద్దీన్ సైఫాన్, సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి పాల్గొన్నారు.

# కుటుంబ,ఆర్థిక,సామాజిక సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి:- కలెక్టర్ త్రిపాఠి





జనసముద్ర న్యూస్, అక్టోబర్ 30: డిండి : నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని రైతు వేదికలోబుధవారంనిర్వహించినసామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ఎన్యుమరేటర్ల శిక్షణా కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సర్వే చట్ట ప్రకారంగా చేయవలసిన ప్రక్రియని,ప్రణాళిక బద్ధంగా,సమర్థవంతంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు ఆమె సూచించారు . బాధ్యతాయుతంగా సర్వే నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా,సక్రమంగా ప్రజలకు అందించుటకై ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డిండి తహసిల్దార్ అంబటి ఆంజనేయులు,ఎంపీడీవో వెంకన్న,ఎంపీఓ సత్యనారాయణ,ఎంఈఓ గోప్యా నాయక్,ఏవోరామలింగేశ్వరరావు,ఎమ్మార్వోకార్యాల య సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా,ఆర్ ఐ లు శ్యాం నాయక్, నరసింహ,మాస్టర్ ట్రైనర్స్ జయరాజ్, పురుషోత్తం, జంగయ్య,నాగరాజు తో పాటు 90 మంది ఎన్యూమరేటర్లు,9 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పట్టబద్రులు తమ ఓటును తప్పకుండా నమోదు చేసుకోవాలి - ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



చొప్పదండి
జనసముద్ర న్యూస్, అక్టోబర్ 30:
పట్టభద్రులు తమ ఓటును విధిగా తప్పకుండా నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు ఈ మేరకు ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గిర్వాణిబీఈడీ కళాశాలలో ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి పట్టభద్రుడు నవంబర్ 6లోగా ఆన్లైన్లో పట్ట బద్రుల ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు తాను ట్రస్మా బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా కరీంనగర్ అదిలాబాద్మెదక్నిజామాబాద్జిల్లాల నుండిఎమ్మెల్సీ బరిలోఉన్నానని అన్నారు
30సంవత్సరాల విద్యారంగా సుదీర్ఘ అనుభవంతో పట్టభద్రులు ఎదుర్కొన్న ఎదుర్కొంటున్న సమస్యలు తనకు స్వయంగా తెలుసా అని అన్నారు వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ప్రతి పట్టభద్రుడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు రాష్ట్రంలోని 11వేల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేశానని అన్నారు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ శిక్షణ కోసం కృషి చేశానని అన్నారు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలము విప్పేందుకు పట్టభద్రులందరూ తనను ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సమావేశానికి ట్రస్మా మండలశాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్మడి కనకరాజు కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్ కదారి రవికుమార్ దేవానంద్ నాగరాజు కూర్మ చలం రత్నాకర్ మేడి శంబయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి ఉద్యోగులకు ఘన సన్మానం



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30
ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం అల్లి నగర్ గిరిజన గ్రామానికి చెందిన ఆదివాసి ఉద్యోగులై న డిప్యూటీ కలెక్టర్ రాయిసుండం చిత్రు పటేల్ ఉపాధ్యాయుడు శ్రీహరి లను ఆల్లీ నగర్ గ్రామస్తులు బుధవారం రోజున శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆత్రం హనుమంతరావు మాట్లాడుతూ గిరిజన బిడ్డలు తప్పకుండా చదువులలో అత్యున్నత స్థాయిలో ఉండాలని చదువులలో ఆదివాసీల బిడ్డలు ముందుండాలని వారు కోరారు ఇద్దరిని ఆదర్శంగా తీసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు

# శాతావాహన వీసీ ని కలసిన ప్రసన్న హరికృష్ణ



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 కరీంనగర్:
ఇటీవల నూతనంగా నియమితులైన శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ నీ బుధవారం రోజు ప్రసన్న హరికృష్ణ మరియు వారి మిత్రులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగావిశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలల ప్రస్తుత పరిస్థితి గురించి, విద్యార్థుల సమస్యలు, వారి భవిష్యత్తు కోసం గుణాత్మక విద్య గురించి చర్చించారు,ఇట్టి సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శనానికి,కళాశాలల అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలను అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రసన్న హరికృష్ణ తెలిపారు

# గట్టుదుద్దెనపల్లి శంషాబాద్ స్టేజీ జాతీయ రహదారి 563 పై ప్రైవేట్ అంబులెన్స్ , కారు డి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మానకోండూర్:
కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం శంషాబాద్ బస్టాండ్ వద్ద ప్రైవేట్ అంబులెన్స్ , కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి .కారులో ప్రయాణిస్తున్న గోదావరిఖనికి చెందిన మెరుగు శ్రీకాంత్ 35, అతని స్నేహితుడు బోలగం చందన్ 26 వీరిద్దరూ కరీంనగర్ నుండి హుజురాబాద్ కు వెళ్తుండగా హుజురాబాద్ నుండి కరీంనగర్ కు వస్తున్నటు వంటి ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనగా మెరుగు శ్రీకాంత్ కు తలకు గాయాలు కాగా చందన్ కు చాతిలో తీవ్రంగా దెబ్బలు తగలడంతో అక్కడ ఉన్న స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి ,పైలట్ కాజా, ఖలీల్ ఉల్లా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ అమ్మా హాస్పిటల్ కు తరలించారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా
అక్టోబర్.30,భువనగిరి నియోజకవర్గ
ప్రతినిధి:జనసముద్రం న్యూస్
బీబీనగర్మండలంలక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన బిట్ల వీరారెడ్డి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించికుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్లు శ్రీనివాస్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తంతరపల్లి అంజయ్య గౌడ్,లక్మీదేవిగూడెం సర్పంచ్ గాదె కవిత,బీబీనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు మిట్టు,బిఆర్ఎస్ పార్టీ లక్మి దేవిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బాలరాజు,రాము,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


# కంగ్టి లో ఎన్యుమరేటర్లకి మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపిడిఓ సత్తయ్య





కంగ్టి ప్రతినిధి జనసంద్రం న్యూస్ అక్టోబర్ 30:
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామాజిక ,ఆర్థిక ,విద్య,ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేకు సంబంధించిన ఎన్యుమరేటర్స్ కి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మొత్తము రెండు సెషన్స్ లో శిక్షణ పూర్తి చేయడం జరిగింది అంతే కాకుండా పదిమంది సూపర్వైజర్స్ కి కూడా శిక్షణ నివ్వడం జరిగింది శిక్షకులుగా కిషన్ ,ఇఫాయత్ అలి, సుభాష్ లుఉన్నారు ఎంపీడీవో తాహాశీల్దార్,ఎంఈఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,ఏపీవో ఏపీఎం ,డిప్యూటీ తాహాసిల్దార్ ఇరిగేషన్ ఏఈ, జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ యశ్వంత్ లు పాల్గొన్నారు ఎన్యుమరేటర్లుగా పంచాయతీ కార్యదర్శులు
ఎస్ జి టి టీచర్లు స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన తంతరపల్లి ఎట్టయ్య గౌడ్ ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించిన విషయము తెలుసుకొని వెంటనే స్పందించి తన వంతు సహాయముగా రూ.10,000/- పదివేల రూపాయల ఆర్థికసాయం వారి కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దల ద్వార అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తంతరపల్లి అంజయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే పై శిక్షణ కార్యక్రమం







మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్
ప్రభుత్వ ఆదేశాల మేరకు మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించ నైనది నవంబర్ 1 నుండి 3 తారీకు వరకు ఇండ్ల జాబితా తదుపరి నవంబర్ 6 తేదీ నుండి శిక్షణ పొందిన ఎన్మరేటర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారు ఏ ఒక్క నివాసగృహం కూడా మిస్ కాకుండా 100% సర్వే పూర్తి చేయాల్సిందిగా తెలపనైనది ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజస్వ మండలాధికారి కోదాడ శ్రీ సిహెచ్ సూర్యనారాయణ హాజరై తగు సూచనలు జారీ చేశారు ఈ శిక్షణ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ శ్రీ రమేష్ గారిచే శిక్షణ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ రూప తహసిల్దార్ సత్యనారాయణ ఏవో రాజు ఎంపీఓ శ్రీనివాస్ ఏపీఓ శైలజ రెవిన్ ఇన్స్పెక్టర్ రామారావు అందరు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరులు పాల్గొన్నారు

## అప్పన్నపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**- చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్న రాణి**



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో బుధవారంరోజుపెద్దపల్లిజిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. స్వప్న రాణి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.
ఈ సదస్సులో కె.స్వప్న రాణి మాట్లాడుతూ ప్రజలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యొక్క విధులు విధానాలు గురించి వివరించినారు.
కోర్టులలో కేసులు ఉన్నవారికి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ రంగంపల్లిలోని ఆఫీసుకు వచ్చి దరఖాస్తు ఇచ్చినట్లయితే సదరు ఆఫీస్ వారు ఉచిత న్యాయవాదిని నియమిస్తారు. ఈ సందర్భంగా వ్యవసాయ చట్టాల గురించి కూడా ప్రజలకు వివరించినారు. వ్యవసాయదారులు వారి అవసర నిమిత్తం ఎరువులు కానీ విత్తనాలు కానీ వ్యాపారుల వద్ద కొన్నట్టయితే దానికి సంబంధించిన రసీదులను తీసుకొని జాగ్రత్తపరచుకోవాలని తెలిపినారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో చాలా మంది రైతులునకిలీవిత్తనాలు వేసి పంటలు నష్టపోతున్నారు కావున సదరు రసీదు ఉన్నట్టయితే ఆ రైతు దానికి సంబంధించినపరిహారాన్నికోర్టు ద్వారా పొందవచ్చని తెలిపినారు. అలాగే గ్రామాల్లో మూఢనమ్మకాలు చేతబడులు అట్లాంటివి ఎదురైతే ప్రజలు ప్రత్యక్షంగా కాకుండా పోలీస్ వారికి దరఖాస్తు ఇచ్చినట్లయితే వారి చేసిన వారి మీద కేసు ఫైల్ చేయడం జరుగుతుంది. నేటి కాలంలో గ్రామాల్లో ఉన్న యువత మత్తుమందుకు బానిసలైతున్నారని దానివల్ల వారి ఆరోగ్యం క్షీణించి మరియు ఆర్థికంగా కూడా చితికి పోతున్నారని కావున తల్లిదండ్రులు వారి వారి పిల్లలను వారి చేసే పనులను గమనించాలని మరియు అలా మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి డ్రగ్ అడిక్షన్ సెంటర్ లలో చేర్పించినట్టయితే ఆ మత్తుకు నుండి బయటకు రావడానికి డాక్టర్లు ట్రీట్మెంట్ ఇస్తారని తెలిపినారు. అలాగే పిల్లలు ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా బెట్టింగ్ చేయకుండా గమనించాలని తెలిపినారు. నేడు ప్రతి గ్రామంలో కూడా ట్రాక్టర్స్ వాడకం ఎక్కువైనందువల్ల నడిపేవారు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలని అలాగే టూ వీలర్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే మైనర్స్ కు వెహికల్స్ ఇవ్వొద్దని వారు ఏదైనా యాక్సిడెంట్ కు వారి యొక్క తల్లిదండ్రుల మీద కేసు ఫైల్ చేయడం జరుగుతుందని తెలిపినారు. అలాగే ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని అది చట్ట రీత్యా నేరమని తెలిపినారు. లోక్ అదాలత్ లను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ న్యాయ సేవ వారు ఏర్పాటు చేసినటువంటి 15100 హెల్ప్ లైన్ నంబర్ న్యాయ సహాయం కొరకు సంప్రదించవచ్చని తెలిపినారు. అలాగే సైబర్ క్రైమ్ ద్వారా ఎవరైనా డబ్బులను పోగొట్టుకున్నట్లైతే పోయిన అరగంటలోపు 1930 నెంబర్ కాల్ చేసినట్టయ్యతే సదరు పోలీస్ వారు మీ డబ్బులని కాపాడుతారని తెలిపారు.
ఈ కార్యక్రమానికి శ్రీనివాస్, కోరండ్ల సంకీర్తన, పంగ శంకర్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు , హనుమాన్ సింగ్ లోక అదాలత్ మెంబర్, శరత్, తాని నరేష్, ఝాన్సీ రాణి , ఇతర న్యాయవాదులు, గ్రామ ప్రజలు హాజరైనారు.

## సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలి

**- కనీసం మద్దతు ధర 10 వేల రూపాయలు ఇవ్వాలి**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.30,
భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు మరియు రైతులతో కలిసి నర్సింహ రైతుల ఇళ్లల్లో తీసుకొచ్చిన పత్తిని పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క రైతు ఎకరానికి 40 నుంచి 45 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలకు అడ్డుగా నిలిచి చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలు లేక అప్పులు ఎక్కువై దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడి అడ్డుకి పావు షేరు అన్న చందంగా పత్తిని రైతులు అమ్ముకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అధికారులు జిల్లాలో 12 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసినామని చెబుతున్న ఎక్కడ సీసీఐ కేంద్రాలలో పత్తిని కొనే నాధుడే లేడని అన్నారు.చాలామంది రైతులు పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలు అవుతున్నామని వడ్డీలు కట్టలేక పోతున్నామని తెలియజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకొని సీసీఐ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి పత్తి నీ కొనుగోలు చేయాలని,మద్దతు ధర క్వింటాకు 10వేల రూపాయలు ఇవ్వాలని,మధ్య దళారీల ఆగడాలను అరికట్టాలని నర్సింహ డిమాండ్ చేశారు.పత్తి మిల్లులలో మధ్య దళారీలు తీసుకుపోయిన పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు తీసుకుపోయిన పత్తికి వివిధ కారణాలు చూపెట్టి 5000 లేదా 5500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని పత్తి మిల్లుల యజమానుల ఆగడాలను అరికట్టాలని లేనిచో మిల్లుల ముందు పత్తి రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని నర్సింహ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా ఇంకాసిపిఎంశాఖకార్యదర్శిబొడ ఆంజనేయులు,పార్టీ సభ్యులు రాగుల పోశయ్య,రాగుల కిష్టయ్య,గ్రామ రైతులుపల్లెర్లబాలస్వామి,కర్కి బాలరాజు,వడ్డబోయిన సత్తయ్య,ఇక్కిరి సోమలు,మంగ శ్రీశైలం,డప్పు కిష్టయ్య,ఎక్కిరి పర్వతాలు,పసుల ఇన్ సెంట్,మంగ సత్తయ్య,మాదాని ప్రసాద్,మంగ సాయిలు,కర్కి బాలయ్య,కర్కి శంకర్,పల్లెర్ల జమాల్,కావలి చంద్రయ్య,రాగులవెంకటేశంతదితరులుపాల్గొన్నారు.

## ఆదివాసి బిడ్డకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 30, (జన సముద్రం న్యూస్)
ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం జెండాగూడాకు చెందిన మెస్రం సాయిశ్రద్ధ ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సాయి శ్రద్దను శాలువాతో సత్కరించి, తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా సాయిశ్రద్ధకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం కృషి చేస్తుందని అనడానికి ఇదొక నిదర్శనమని తెలిపారు. సాయిశ్రద్ధ కష్టపడి చదివి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ పివిటిజి మెస్రం మనోహర్, సాయిశ్రద్ధ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా,జనసముద్రం న్యూస్
అక్టోబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
బీబీనగర్ మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందినబిట్లవీరారెడ్డి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బీబీనగర్ మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్ ఉన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.30,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన బిట్ల వీరారెడ్డి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బీబీనగర్ మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్ ఉన్నారు.

## వెలుగుల పండుగ దీపావళి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**
**- ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు**



కరీంనగర్ జనసముద్రం న్యూస్
ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆనంద దీపావళి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.
హిందూ సంస్కృతిలో దీపావళి విజయానికి ప్రతీకగా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని, మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. సంకల్పం, చైతన్యంతో ముందుకు సాగేందుకు దీపావళి పండుగ స్ఫూర్తినిస్తుందని తెలిపారు.
బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. హిందువులు జరుపుకునే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ దీపావళి అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రజలందరి ఇండ్లలో కొంగోత్త వెలుగులు నింపాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## సొంత నిధులతో గ్రామ ప్రజలకు ఒక సంవత్సరం చందా





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి మండలంలోనితాజ్పూర్ గ్రామంలో ఇంటింటా దినపత్రిక తన సొంత ఖర్చుతో ఒక సంవత్సరం చందా ఇంటింటా దినపత్రిక వేయించడం జరుగుతుంది బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్
ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు అవగాహన కూడా కలుగుతుందని పత్రిక వచ్చే కథనాలు వార్తలు ద్వారా తను సుమారు 150 పత్రికలు తన గ్రామానికి వేయించడం జరిగినది అందుకుగాను ఆ గ్రామ ప్రజలు గానీ యువకులు గాని చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు గాని విద్యార్థుల దినపత్రిక సంచికను జరిగే వార్త కథనాలను చదువుతూ ప్రతి ఒక్కరూ అవగాహన కలుగుతుందని తెలిపారు
మా గ్రామ విద్యార్థుల తరఫున మా పిల్లల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు ఇలాంటి పేపరే కాకుండా అనేక సేవలు మా గ్రామానికి తను స్వయంగా సొంతంగా చేయడం జరుగుతుంది అనేక సేవా భావనలతో అనేకమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఎల్లప్పుడు ఉంటామని తెలియజేశారు. అందుకు మా గ్రామం ప్రజలకు రుణపడి ఉన్నామని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది.

## జమ్మికుంట, హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులను అభినందించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్





జనసముద్రం న్యూస్ కరీంనగర్:
కరీంనగర్ జిల్లాలో అత్యధిక బిజెపి సభ్యత్వాలు చేపించడం పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం రోజు కరీంనగర్ జరిగిన బిజెపి సమావేశంలో జీడి మల్లెష్ ను శాలువా కప్పి అభినందించడం జరిగింది. జమ్మికుంట పట్టణంలోని 39 బూత్ లల్లో సుమారు 11 వేల సభ్యత్వాలు చేపించినట్టు జీడి మలేష్ తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం కావడానికి నాతోపాటు బీజేపీ పట్టణ కమిటీ,బూత్ అధ్యక్షుల సమిష్టి కృషి అని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగానే ప్రజలు పెద్దయెత్తున, స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకున్నారని మల్లేష్ అన్నారు.

**హుజురాబాద్**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ పట్టణం ప్రతి బూత్ లో 200 పైగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకు హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజుని సన్మానించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, మరియు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి. ఈసందర్భంగాహుజురాబాద్పట్టణనాయకుల కుకార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వచ్చే నెల 4 న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ జిల్లా సదస్సును జయప్రదం చేయండి :మంద కృష్ణమాదిగ రాక



మునగాల: ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30:
మునగాల మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత ఎం ఎస్ పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ వహించగా,ముఖ్యఅతిథులుగా : ఏపూరి రాజు మాదిగ ఎం ఆర్ పిఎస్ ,ఎంఎస్ పి, జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగలు హాజరై మాట్లాడుతూ,
సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు ఇచ్చిన తీర్పును స్వాగతించి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నామని, భారతదేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగ జాతికి ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి మరో పోరాటానికి మాదిగ,ఉపకులాల ప్రజలను గ్రామ,మండల స్థాయిలో ప్రజలను సిద్ధం చేయడం కోసం వచ్చే నెల 4 న ఉమ్మడి నల్గొండ జిల్లాకేంద్రం జె ఎస్ ఎం ఫంక్షన్ హాల్లో నిర్వహించబోయే మాదిగలధర్మ యుద్ధమహాసభకు ముఖ్యఅతిథులుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ, విచ్చేయడం జరుగుతున్నది కాబట్టి పెద్ద ఎత్తున మండల పరిధి మరియు నియోజకవర్గం నుండి జాతి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు,
ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కత్తి శ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య, ఉపాధ్యక్షులు జిల్లేపల్లి శ్రీకాంత్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మునగాల పట్టణ నాయకులు వెంకన్న,లింగయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జన్నారం మండలం తాజా మాజీ జెడ్పీటీసి ఎర్ర చంద్రశేఖర్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30
ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల్ తాజా మాజీ ఎర్ర చంద్రశేఖర్ మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యూణ్యత గల పండగ అయినా అటువంటి దీపావళి పండగను చాలా భక్తి శ్రద్దల తో జాగ్రత్తగా జరుపుకోవాలని జన్నారం మండల ప్రజలకు సూచించారు పిల్లలు టపాసులు పేల్చే విషయాలలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని వారు కోరారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## పకడ్బందీగా ఇంటిటి సర్వే అవగాహన సదస్సు నిర్వహించాలి: డిఈఓ రాధ కృష్ణ





మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం,
అక్టోబర్ 30 (జనసముద్రం న్యూస్ ):
కుటుంబ ఇంటిటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి డిఇఓ రాధ కృష్ణ అన్నారు. గురువారం నాడు కొల్చారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమగ్ర కుటుంబ ఇంటిటి సర్వే నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్ లకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ల తో పాటు వివిధ శాఖాల సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు మండల ప్రత్యేక అధికారి, డి ఈ ఓ రాధ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటిటి సర్వే నిర్వహణ పై అవగాహన కల్పించారు. అనంతరం రాద కృష్ణ మాట్లాడుతూ కుటుంబ ఇంటిటి సర్వే ను పకడ్బందీగానిర్వహించాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు.

## శ్రీవెంకటేశ్వర బేలర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పత్తెం రాజు గడ్డి కట్టకు 35రూపాయలుగా తీర్మానం.



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర బేలర్స్ అసోసియేషన్ యూనియన్ ఎన్నికలను బుధవారం నిర్వహించారు.
అధ్యక్షులుగా పత్తెం రాజు,ఉపాధ్యక్షులుగా గండికోట రాయమల్లు,క్యాషియర్ గా గూళ్ళ అనిల్,ప్రచార కార్యదర్శిగా మౌటం రాజు,శ్రీమూర్తి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.తన ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు రాజు ధన్యవాదాలు తెలియజేశారు.
యూనియన్ సభ్యులకు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం కృషి చేస్తానని రాజు తెలిపారు.దారం రేటు పెరగడంతోపాటు బేలర్ సమన్ రేట్లు పెరగడం వల్ల గడ్డి కట్టల రేట్లు పెంచినట్లు వారు పేర్కొన్నారు.గడ్డి కట్టకు 35రూపాయలుగా సమావేశంలో నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కట్టకు 35రూపాయలు ఇచ్చిసహకరించాలనిరైతులనుకోరారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పెసరి రాధాకృష్ణ,మౌటం మల్లేష్,పత్తెం రాజశేఖర్,జీల ఐలయ్య, గండికోట శ్రీకాంత్,పత్తెం శ్రీనివాస్,బాలయ్య,పిట్టలరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు అడుగుల పాము



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం,
అక్టోబర్30,మెదక్ జిల్లా:
చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట వద్ద మెదక్ – చేగుంట ప్రధాన రహదారిపై ఎనిమిది అడుగుల పెంజర పాము రోడ్డు దాటుతూ రోడ్డు లారీ చక్రాల కింద పడి మృతి చెందింది. పెంజర పాము మృత్తి చెందడంతో వాహనదారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### -శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు గండు బసవయ్య యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు గండు బసవయ్య యాదవ్ ఆధ్యర్యంలో బీబీనగర్ పట్టణంలో నవంబర్ 9వ తేదిన భువనగిరిలో జరుగు సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీబీనగర్ మండల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,పర్వతం శ్రీహరి యాదవ్,మాజీ సర్పచ్ పర్వతం కృష్ణ యాదవ్,కోసాని వీర మల్లేష్ యాదవ్,గుండమోని మల్లేష్ యాదవ్,పర్వతం శివ యాదవ్,మర్రి పాండు యాదవ్,మర్రి పాండు యాదవ్,బాత్క అశోక్ యాదవ్,నీలా లింగం యాదవ్,యూత్ అధ్యక్షులు మేకల భూమి యాదవ్ మరియు పర్వతం రంజిత్ యాదవ్,శ్రీరామ్ శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలి -తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యం.డి.షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.30,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, జర్నలిస్ట్ పై తప్పుడు కేసులు బనయించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల రక్షణ కొరకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఇకపై జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియోద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

## శక్తి మిషన్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు -కర్తాల శ్రీనివాస్ శక్తి మిషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో శక్తి మిషన్ మరియు జైభీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్ తెలిపారు.నవంబర్ 3వ తేదీ ఆదివారం నుండి తరగతులు ప్రారంభం అవుతాయని అన్నారు.విద్యార్థులు,ఉద్యోగులు,రాజకీయ నాయకులు,గృహిణులు మరియు ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తరగతులు ప్రతి రోజు సాయంత్రం 6:30ల నుండి 7:30ల వరకు నిర్వహించబడతాయని అన్నారు.అడ్మిషన్ కొరకు 9391954727 నెంబర్ కు ఫోన్ చెయ్యాలని సూచించారు.

## రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం 20 లక్షల 24 వేల రూపాయలు వసూళ్లు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 30
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రామగుండం లోని సింధూర ఇంజనీరింగ్ కళాశాల నుంచి 20 లక్షల 24 వేల 140 రూపాయలను వసూలు చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
రామగుండం కార్పొరేషన్ లో ఉన్న సింధూర ఇంజనీరింగ్ కళాశాల ఆస్తి పన్ను గత 5 సంవత్సరాల నుండి చెల్లించని కారణంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ ద్వారా వచ్చిన దరఖాస్తుకు రామగుండం తహసీల్దార్ కుమార స్వామి ద్వారా సంబంధిత కళాశాల ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రెవెన్యూ శాఖ ఆస్తి నీ స్వాధీనం చేసుకుని వేలం నిర్వహిస్తుందని నోటీసులు జారీ చేయడంతో సింధూర ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు బకాయిలో ఉన్న ఆస్తిపన్ను 20 లక్షల 24 వేల రూపాయలను బుధవారం చెల్లించడం జరిగిందని మరియు ఇదే విదంగా ఇంకో (9) మంది రామగుండం కార్పొరేషన్ కి ఆస్తి పన్ను బకాయి ఉన్నారని వారికి కూడ తహసీల్దార్ రామగుండం నోటీసులు జారీ చేశారని వారు కూడ చెల్లించని పక్షం లో చట్టప్రకారం వారి ఆస్తులను రెవిన్యూ శాఖ ద్వారా స్వాధీన పర్చుకుని వేలం ద్వారా బకాయిలు వసూలు చెయ్యడము జరుగుతుంది అని ఈ 9 మంది లో ఒక సినిమా థియేటర్ యజమాని హైకోర్టు నూ ఆశ్రయించి స్టే పొందేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సకాలం లో తహసిల్దార్ రామగుండం హై కోర్టు లో కౌంటర్ దాఖలు పర్చి వారికి స్టే రాకుండా కూడా అడ్డుకోవడం జరిగిందని అన్నారు.వారి వివరాలు 1.దేవప్ప కవిత టాకీస్ వారు 3448763/- ఆస్తి పన్ను, 2.లోటస్ ఎంబీఏ కళాశాల వారు 1467845/- రూపాయల ఆస్తి పన్ను, 3.నారాయణ సురేందర్ రెడ్డి రామిరెడ్డి గురువారెడ్డి 2407960 4. వీరాంజనేయ ఇండస్ట్రీస్ 1840006/- రూపాయల, 5.ఫణి జూనియర్ కళాశాల 900013/- 6. ముక్క నరసింహమూర్తి 2543229/- 7.సదానందంథియేటర్ 360947/- రూపాయల, 8.1167350/- రూపాయల,
9. కాసరి పాపయ్య 258546/-రూపాయల ఆస్తి పన్ను దీర్ఘ కాలికంగా జిల్లాలో వివిధ స్థానిక సంస్థలకు ఆస్తి పన్ను బకాయి ఉన్నాయని అన్నారు.ఆస్తి పన్ను బకాయి ఉన్నవారు వీలైనంత త్వరగా చెల్లించగరని లేనిచో అందరి పై ఇలాగే రెవిన్యూ రికవరీ చట్టం ద్వారా పన్ను భాఖాయిలని వసూలు చేసేందుకు తహసిల్దార్ ల ను రంగం లోకి దించుతనని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని 250పడకల ఆసుపత్రిగా మారుస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

**- చిగురుమామిడిలో సీఎం,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు..**
**- 82కోట్ల రూపాయలను విడుదల చేయటంపై హర్షం...**



చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రి నుండి 250పడకు ఆసుపత్రిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.
250పడకల ఆసుపత్రిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 250పడకల ఆసుపత్రిగా మార్చడానికి 82కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ శాసనసభ్యులుగా ఎన్నిక అయ్యాక నియోజకవర్గం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని తిరుపతి రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.
250పడకల ఆసుపత్రిగా మార్చడానికి అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు తిరుపతిరెడ్డిధన్యవాదాలు తెలియజేశారు.
హుస్నాబాద్ కు 250పడకల ఆసుపత్రి రావడం పట్లచిగురుమామిడిమండలప్రజలు,కార్యకర్తలు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గానికి అతి తక్కువసమయంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడురుణపడిఉంటామనిపలువురు చెబుతున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,మహిళా మండల అధ్యక్షురాలు పోలు స్వప్న,గ్రామశాఖఅధ్యక్షులువంగకనకయ్య,మాచమల్ల రమణయ్య,ఎనగందులలక్ష్మణ్,కూతుబుద్దిన్,వడియా ల సుధాకర్ రెడ్డి,నాయకులు సాంబారి బాబు, మాచమల్ల కిషోర్,సంజీవ్,పొన్నం సంపత్,పూల లచ్చిరెడ్డి,రమేష్,పోటుసంజీవరెడ్డి,కోనేటి నారాయణ, రవీందర్ గౌడ్,వడియాల సంతోష్ కుమార్,బుర్ర కుమార్,తదితరులు ఉన్నారు.

## ఇందిరా డైరీ కార్యాచరణ చేపట్టాలి తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రొఫెసర్ స్టీవెన్ నిల్, సుభాష్ చంద్రబోస్



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 30 :
ఇందిరా డైరీ కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రొఫెసర్స్ స్టీవెన్ నిల్, సుభాష్ చంద్రబోస్, ఇందిరా డైరీ ఏపి ఎం జంగం లక్ష్మణరావు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్నేహంజలి మండల సమైక్య కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
ఇందిరా డైరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ మార్కెటింగ్ కి, రవాణాకి పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. డైరీలకుపాలసరఫరాచేస్తున్నవారికిగేదెల పెంపకంలో అవగాహన కల్పించాలని, గేదెలు ఉన్నవారికి గేదెల షెడ్డు, పశుగ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.అందుకుమండలకేంద్రంలో5000 లీటర్లసామర్థ్యంగల పాలసీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరా డైరీలో సభ్యత్వం కలిగి ఉన్న వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆయా వర్గాల కార్పొరేషన్ ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం ఇందిరా డైరీ నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో డిపిఎం శ్రీనివాస్ రావు, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, మండల సమాఖ్య ఏపీఎం యద్దనపూడి పద్మాలత, సీసీలు కనకపుడి వెంకటేశ్వర్లు, లావూరి ఝాన్సీ భాయ్, కే పుల్లయ్య, జి శ్రీనివాసరావు, జెట్టి.శోభ, వివో ఏలు, పాలమిత్ర లు, సభ్యత్వం కలిగిన సభ్యులు పాల్గొన్నారు.

## దీపావళి మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా గోపాలరావుపేట జట్టు




జనసముద్రం న్యూస్, పినపాక, అక్టోబర్ 30.
దీపావళి పండుగ సందర్భంగా పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చ నవీన్ఆధ్వర్యంలోనాలుగు రోజులపాటు ఉత్కంఠంగా జరిగిన వాలీబాల్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. వాలీబాల్ పోటీ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణసహకారంతోఅన్నదానకార్యక్రమంనిర్వహించారు .ఫైనల్ లో చింతకుంట వర్సెస్ చిరుమల్ల జట్లు పాల్గొనగా ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచులో చింతకుంట జట్టు విజయం సాధించింది.స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు 25 వేల నగదు పురస్కారంతో పాటు షీల్డ్ ను బహుకరించారు. పోటీలకు ముఖ్య అతిథిగా పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, పినపాక మండలం మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, క్రీడాభిమానులు పాతికేయ మిత్రులుపాల్గొన్నారు.
అదేవిధంగా రన్నరప్ గా నిలిచిన జట్టుకు ద్వితీయ బహుమతిగా పదిహేను వేల రూపాయలను అందించారు.తృతీయబహుమతిగానిలిచినబయ్యారం జట్టుకు పదివేల రూపాయలను అచ్చా నవీన్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గోడిశాల రామనాధం మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఎంతో ఆట స్ఫూర్తి దాగుందని దానిని వెలికి తీసే ప్రయత్నంలో ఆచ్చా నవీన్ చేసిన కృషి ఈ ప్రాంత యువ క్రీడాకారులకు ఎంతో సహకారమని అని కొనియాడారు.

## నవంబర్ 2 తారీఖున జరిగే అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ సమావేశికి కార్యకర్తలు అనుబంద సంఘాలు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలి

**- జన్నారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్**



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30
ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొండుకూరు ప్రభుదాస్ మాట్లాడుతూ
నవంబర్ 2వ తారీఖున జరిగే ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ముఖ్య కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము ఈ సమావేశానికిముఖ్యఅతిథిగాఎమ్మార్పీఎస్వ్యవస్థాప కులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య తెలపడం జరిగింది ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అమలు చేయుమని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది కానీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న అలసత్వానికి నిరసనగా నవంబర్ 2న జన్నారం మండలంలో ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశం జరగబోతుంది మాదిగ, మాదిగ ఉపకులాలు సంఘాలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి జంగం రవి, ఉపాధ్యక్షులు బచ్చల కృష్ణ, ప్రచార కార్యదర్శి ముల్కల రమేష్, క్యాషియర్ మంద రాజేష్, శ్రీ పెళ్లి అంజన్న ,కొండుకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# చుట్టమల్లే వీడియో సాంగ్.. రొమాంటిక్ మెలోడీకి మతి పోవాల్సిందే!



జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమాలో బ్లాక్‌బస్టర్ అయిన సాంగ్స్‌లో చుట్టమల్లే పాట ముందు వరుసలో ఉంటుంది. ఈ పాటకు థియేటర్లు సైతం ఊ కొడుతూ ఊగిపోయాయి. అంతలా యూత్‌ను పిచ్చెక్కించిన ఈ పాట ఫుల్ వీడియోను శనివారం రిలీజ్ చేశారు. విడుదలైన నిమిషాల్లోనే మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ పాటలో తారక్, జాన్వీ కపూర్‌ల కెమిస్ట్రీ అదిరిపోయింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించాడు. శిల్పరావు గాత్రం ఈ రొమాంటిక్ మెలోడీని మరో లెవల్‌కు తీసుకెళ్లింది. దేవర సినిమా విషయానికి వస్తే సెప్టెంబర్ 27న విడుదలైన ఈ మూవీ రూ.500 కోట్లకు పైగా వసూలు చేసింది. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ .కె నిర్మించారు.



# సమంత బాటలో శృతిహాసన్?

సినిమా రంగంలో అనుకున్నవన్నీ జరగవు. కొన్నిసార్లు ఊహించనవీ జరుగుతాయి. అలా టాప్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న నటి సమంత కెరీర్ ఒక్కసారిగా సమస్యల్లోకి నెట్టబడింది. భర్త నాగచైతన్య నుంచి విడిపోవడం, అదే సమయంలో మయోసైటీస్ అనే అరుదైన వ్యాధికి గురయ్యారు. దీంతో సినిమాలకు దూరం అయ్యారు. ఆ వ్యాధి నుంచి బయట పడటానికి చాలా ప్రయత్నాలు చేశారు. పలు రకాల వైద్యం, యోగాలు, ధ్యానాలు చేశారు. మొత్తం మీద వ్యాధి నుంచి బయట పడ్డారు. అయితే ఇంకా నటనకు సిద్ధం కాలేదు. కారణం వచ్చిన చిత్రాలు వెనక్కి పోవడమేనని సమాచారం. మలయాళంలో మమ్ముట్టికి జంటగా నటించే అవకాశం వచ్చిందన్నారు. సొంతంగా చిత్ర నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. వీటిలో ఏవీ జరగలేదు. అలాగే చైన్నై లవ్‌స్టోరీ అనే ఆంగ్ల చిత్రంలో నటించనున్నట్లు వార్తలు వెలువడ్డాయి. కారణాలేమైనా ఆ చిత్రం కూడా చేజారిపోయింది. అయితే ఆ చిత్రంలో నటించే అవకాశాన్ని నటి శృతిహాసన్ చేజిక్కించుకున్నారనే ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఈమె కూడా ఆ చిత్రం నుంచి వైదొలగినట్లు సమాచారం. శృతిహాసన్ అంగీకరించి, వైదొలగడం అనేది ఇది రెండోసారి. ఈమె ఇప్పటికే తెలుగు చిత్రం డెకాయిట్ లవ్‌స్టోరీ అనే చిత్రం నుంచి వైదొలగారు. టాలీవుడ్ నటుడు అడవి శేషు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నటి శృతిహాసన్ నటించడానికి అంగీకరించారు. ఈ చిత్ర టీజర్ కూడా విడుదలై మంచి ఆదరణ పొందింది. అలాంటి సమయంలో కారణాలేమైన శృతిహాసన్ ఆ చిత్రం నుంచి వైదొలిగారు. తాజాగా ఆంగ్ల చిత్రం చైన్నై లవ్‌స్టోరీ నుంచి వైదొలిగినట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వీటన్నింటికీ కారణం ఆమె నటిస్తున్న కూలీ చిత్రమేనా? అంటే అవుననే సమాధానమే కోలీవుడ్ వర్గాల నుంచి వస్తోంది. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కూలీ. లోకేశ్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే తొలి షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఆ తరువాత రజనీకాంత్ అస్వస్థతకు గురి కావడంతో షూటింగ్ వాయిదా పడింది. కాగా ఈ చిత్రంలో నటి శృతిహాసన్ రజనీకాంత్‌కు కూతురిగా నటిస్తున్నట్లు సమాచారం. కాగా కాల్‌షీట్స్ సమస్య కారణంగానే ఆమె చైన్నై లవ్‌స్టోరీ చిత్రం నుంచి వైదొలగినట్లు ప్రచారం జరుగుతోంది.







# కేజీఎఫ్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది

శ్రీ మురళి హీరోగా డా. సూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బఘీర'. ఇందులో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించారు. హెూంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31 విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రదర్శకుడు డా. సూరి మాట్లాడుతూ%-% "ప్రశాంత్ నీల్‌గారి 'కేజీఎఫ్, సలార్' చిత్రాల రైటింగ్ విభాగంలో నేనూ ఉన్నాను. శ్రీ మురళిగారితో నేను ఒక సినిమా చేద్దామనుకున్నప్పుడు కథ కుదర్లేదు. అప్పుడు తన దగ్గర కథ ఉందని ప్రశాంత్ నీల్‌గారు చెప్పడంతో 'బఘీర' చిత్రం ప్రారంభమైంది. సూపర్ హీరో అవ్వాలనుకున్న ఓ కుర్రాడి కథే ఈ చిత్రం. ఈ సినిమా అవుట్‌పుట్ చూసి ప్రశాంత్ నీల్‌గారు హ్యాపీ ఫీలయ్యారు. శ్రీ మురళి బాగా నటించారు. 'బఘీర'ను 'కేజీఎఫ్'తో ?ల్చి మాట్లాడుతున్నారు. 'బఘీర' సినిమా 'కేజీఎఫ్' టోన్‌లో ఉండదు. 'కేజీఎఫ్' చరిత్రలాంటి సినిమా. ఈ సినిమాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది" అన్నారు. ఇంకా మాట్లాడుతూ%-% "పన్నెండేళ్ల క్రితం యశ్‌తో ఓ సినిమా చేశాను ('లక్కీ'). ఆ తర్వాత యశ్‌తో ట్రావెల్ అయ్యాను. యశ్ కథలను నేనే వినేవాడిని. అయితే యశ్‌తో నేను అనుకున్న సినిమా వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత 'కేజీఎఫ్' వల్ల యశ్‌కు చాలా సమయం పట్టింది. దీంతో నేను శ్రీ మురళితో 'బఘీర' చేశాను" అని తెలి?రు.

# బాలీవుడ్‌లో మరో కాంట్రవర్సీ మూవీ

నిజజీవిత సంఘటనలు, వివాదాలపై హిందీలో ఎప్పటికప్పుడు సినిమాలు వస్తూనే ఉంటాయి. 'ద కశ్మీర్ ఫైల్స్', 'ద కేరళ స్టోరీ' చిత్రాలు అలాంటివే అని చెప్పొచ్చు. థియేటర్లలో రిలీజ్ అయినప్పుడు, మళ్లీ ఓటీటీలోకి ఈ మూవీస్ వచ్చిన టైంలో రచ్చ రచ్చ జరిగింది. ఇప్పుడు మరో కాంట్రవర్సీ కాన్సెప్ట్‌తో తీసిన చిత్రం ఒకటి విడుదలకు సిద్ధమైంది. తాజాగా టీజర్ రిలీజ్ చేయడంతో వార్తల్లో నిలిచింది.2002లో గుజరాత్‌లోని గోద్రాలో అల్లర్లు జరిగాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌ని దుండగులు దహనం చేశారు. ఈ వివాదం చాలా ఏళ్ల పాటు కోర్టులో నడిచింది. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై సినిమా అంటే సాహసమనే చెప్పాలి. టీజర్ మంచి ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. '12%ఫ్త్ర% ఫెయిల్' విక్రాంత్ మస్సే, రాశీఖన్నా ఇందులో లీడ్ రోల్స్ చేశారు.





# కృష్ణగిరిలో ఏంజరిగింది?

'నా గత చిత్రాలు కొన్నింటిలో కంటెంట్ పరంగా తప్పులు జరిగాయి. అలాంటివి రిపీట్ కాకుండా ఈ సినిమాను జాగ్రత్తగా తీశాం. ఇందులో అనవసరపు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు. ట్క్లైమాక్స్ ఘట్టాలు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అన్నారు హీరో కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన తాజా చిత్రం 'క' ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌కు సుజీత్, సందీప్ దర్శకత్వం వహించారు. శనివారం ట్రైలర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. ఈ సినిమాలో తాను పోషించిన వాసుదేవ్ పాత్రలో గ్రేషేడ్స్ కూడా కనిపిస్తాయని చెప్పారు. బీ, సీ సెంటర్ల ప్రేక్షకులే లక్ష్యంగా ఈ సినిమా తీశానని, 80వ దశకాన్ని ప్రతిబింబించేలా ప్రతీ సన్నివేశాన్ని అద్భుతంగా డిజైన్ చేశామని, కృష్ణగిరి అనే గ్రామంలో చోటుసుకునే అనూహ్య సంఘటనలు ప్రేక్షకుల్ని థ్రిల్‌కి గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, సంగీతం: సామ్ సీఎస్.